నవతెలంగాణ
1
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
శనివారం 18 ఫిబ్రవరి 2023

రాంరెడ్డిపేటలో కంటి వెలుగు క్యాంపు



నవతెలంగాణ-కల్హేర్

నిజాంపేట, కల్హేర్ మండల పరిధిలోని రాంరెడ్డిపేటలో గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం జెడ్పీటీసీ నరసింహరెడ్డి ప్రారంభించారు. క్యాంపు శిబిరాల వద్ద ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ విధానాన్ని పరిశీలించి అయ్యర్ మెషిన్ తో ఇంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వారి కంటి సామర్థ్యాన్ని బట్టి కళ్లద్దాలను అందించారు. 18 ఏండ్లు పైబడిన వారు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ దుర్గవ్వ, ఎంపీవో శ్రీనివాస్, కంటి వెలుగు టీం మెడికల్ ఆఫీసర్ పవన్ కళ్యాణ్, సిహెచ్ఓ ఏక్ నాథం, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం, కల్హేర్ నిజాంపేట్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఈశ్వర్, పార్టీ కల్హేర్ మండల ఉపాధ్యక్షుడు ఎస్.యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారి ఆధ్వర్యంలో శివ జయంతి వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్ టౌన్షిప్‌లో శివరాత్రిని పురస్కరించుకొని బ్రహ్మకుమారి వారు ఏర్పాటు చేసిన శివ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి, సినీ నటుడు మురళి మోహన్, సినీ నటి జీవిత రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రహ్మకుమారి వారు చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. దైనందిన జీవితంలో ప్రశాంతత సమకూర్చుకుంటే మనిషి మనుగడ ప్రశాంతంగా కొనసా గుతుందని భావించిన బ్రహ్మకుమారి సంస్థలు సమాజంలో శాంతి కోసం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారి తో బెల్ శాఖ బ్రహ్మకుమారిస్ నిర్వాహకురాలు సరళ,భేల్ డీజీఎం శ్రీనివాస్ రావు, డీఎస్పీ నర్సింహరావు తదతరులు పాల్గొన్నారు.

అన్నింటా శుభం చేకూరాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా ప్రజలకు మంత్రి హరీశ్‌రావు మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, స్వామి ఆశిస్సులతో సీఎం కేసీఆర్ నేతృత్వంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతు న్నాయని, సబ్బండ వర్గాల ప్రజలకు ఫలాలు అందించడం లో సఫలీకృతం అయిందని అన్నారు. పరమేశ్వరుని దయతో జిల్లా రైతాంగానికి కాళేశ్వరం జలాలతో సాగు నీరు ఇచ్చి రైతుల కళ్ళల్లో ఆనందం చూసే గొప్ప సంతృప్తినిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాని కోరుకున్నారు.

ఏడుపాయల జాతర బస్సులను ప్రారంభించిన డి.ఎం



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట నుంచి ఏడుపాయల వన దుర్గ భవాని పుణ్య క్షేత్రానికి ఆర్టీసీ బస్సులను సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేంద్ర శుక్రవారం ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలోని శివ క్షేత్రాలకు ఆర్టీసీ బస్సులను వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏడుపాయల వనదుర్గ భవాని పుణ్యక్షేత్రానికి సంగారెడ్డి, సదాశివపేట నుంచి ప్రయాణికులు వెళ్లేందుకు బస్ సౌకర్యాలను కలిపించినట్టు తెలిపారు. ఆర్టీసీ సేవలను ప్రయాణికులు వినియోగించుకొని ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. బస్టాండ్ ఇంచార్జ్ కంట్రోలర్ ప్రకాష్, ఆర్టీసీ ఆర్టీసీ అధికారులు మహమూద్, శ్రీనివాస్,బొంతప్ప, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ కార్యక్రమంలో జెడ్పీటీసీ, సర్పంచ్



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణపూర్ గ్రామానికి చెందిన ఎర్ర రవీందర్ వివాహం శుక్రవారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి జడ్పీటీసీ జి నర్సింహారెడ్డి, సర్పంచ్ కిష్టారెడ్డి హాజరై నూత న వధూవరులను ఆశీర్వదించారు. దావీదు, రాజు, సిమన్, సురేష్, బాలయ్య, వెంకయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-కంగ్టి

మండలంలోని యన్కెమురి గ్రామానికి చెందిన పత్రికా విలేకరి దావిద్ కుమారుడి తొట్టెల కార్యక మంలో డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని.. చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రవ ంలో కంగ్రెస్ పార్టి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిష్టారెడ్డి పేటలో కంటి వెలుగు ప్రారంభం



నవతెలంగాణ-అమీన్‌పూర్

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కృష్టారెడ్డిపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అమీన్పూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఈర్ల దేవానంద్ ముదిరాజ్, జెడ్పీటీసీల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు గంగుల సుధాకర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆలోచన ఎంతో గొప్పదని.. ఈ కార్యక్రమంతో ఎంతోమంది పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అమీన్పూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేశ్వర్, పలువురు, ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అర్హులైన పేదలకే డబుల్ ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-కొండాపూర్

అర్హులైన పేదలకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని బీఎస్పీ నియో జకవర్గ అధ్యక్షులు వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు మహిపాల్‌తో కలిసి శుక్రవారం మండల ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు. కొండాపూర్ మండలంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. గ్రామాల్లో సమగ్ర విచారణ జరిపించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. బహు జన్ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిపల్లి బాలయ్య జిల్లా మహిళా కన్వీనర్ పల్లవి, జిల్లా కార్యదర్శులు దావీదు, గంగేరి శ్రీధర్, అసెంబ్లీ కోశాధికారి సుభాష్ చందర్, మండల కార్యదర్శి లక్ష్మణ్, రమేష్, మహిళలు పాల్గొన్నారు.

చాల్కి పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని చాల్కీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. డీఈఓగా తుకారం, ఎంఈఓగా సంగమేశ్వర్, హెచ్‌ఎంగా నాగేష్, ఉపాధ్యాయులుగా జనార్ధన్, హనుమంతు, భవాని వ్యహరించి.. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. టీచర్లుగా బోధించిన విద్యార్థులను చాల్కి పాఠశాల హెచ్‌ఎం గంగా మోహన్ అభినందించారు.

కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండలాధ్యక్షుడుగా వడ్డే కృష్ణ



నవతెలంగాణ-జిన్నారం

కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండల నూతన అధ్యక్షులుగా కొడకంచి మాజీ ఎంపీటీసీ వడ్డే కృష్ణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. మండల కేంద్రమైన జిన్నారంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమక్షంలో జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కలాలి రాజు గౌడ్ మాదారం, నాయకోటి లక్ష్మణ్ నల్తూర్, శ్రీను రాళ్లకత్వ,రాజగోపాల్ రెడ్డి అండుర్, జనరల్ సెక్రటరీగా ఆర్ సత్యనారాయణ ముదిరాజ్ అండూర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పల్నాటి భాస్కర్,ఆది మల్లేష్, అన్నారం సాయి లు,సెక్రటరీలుగా బల్గారం రాములు, ఎండి కలీం, ప్రకాష్ గౌడ్, మహేందర్ రెడ్డి,కోశాధికారిగా పట్నం శ్రీనివాస్‌తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

నర్సాయపల్లి లో స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని నర్సాయపల్లి జడ్పీహెచ్‌ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం సపరిపాలనా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేశం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డిలు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థి ఉపాధ్యాయులు ముస్త్యాల భావన, ముస్త్యాల శిరీష, (ఉన్నత)వర్షిత, ప్రవీణ (ప్రాథమిక)లకు బహుమతులు అందించారు. జిల్లా విద్యాశాఖాధికారిగా టి. అనిల్, ప్రధానోపాధ్యాయులుగా సి. హెచ్. సిద్ధార్థ, హర్షవర్ధన్ రెడ్డి లు. మండల విద్యాశాఖాధికారిగా వర్షిణి , అటెండర్ గా అరవింద్ పీఈటీ గా వినీల్ వ్యవహరించారు. శిరీష ,కావ్య ,భార్గవి ,పర్శరాములు , సతీశ్ తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయ బృందం ఆంజనేయులు, నర్సింహులు, నాగేందర్ , లింగయ్య, కాంతికృష్ణ , అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ టు సదాశివపేట

మెట్రో విస్తరణకు మోక్షమెప్పుడు



- పటాన్‌చెరు-సంగారెడ్డి వరకు సీపీఐ(ఎం) పాదయాత్ర
- బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని పలుమార్లు ఆందోళనలు
- ప్రజా ఉద్యమంగా మారుతోన్న మెట్రో డిమాండ్
- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే జగ్గారెడ్డి
- మూడో దశలో మియాపూర్-సదాశివపేటకు నిధులొచ్చేనా
- విస్తరించిన విద్యా సంస్థలు, కంపెనీలు, పుణ్యక్షేత్రాలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

హైదరాబాద్ మహానగర విస్తరణ సంగారెడ్డి పట్టణాన్ని తాకింది. హైదరాబాద్-ముంబయి జాతీయ రహదారి 65, కంది-నాందేడ్ రహదారులుండడంతో ఐఐటీ హైదరాబాద్, సంయుక్త వంటి ఇంటర్నేషనల్ విద్యా సంస్థలు, సాఫ్ట్‌వేర్, ప్యానిప్యాక్చరింగ్ కంపెనీలు, ప్రధాన కార్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, గ్రేటర్ కాలనీలు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాలు విస్తరించాయి. మియాపూర్ నుంచి సంగారెడ్డి ఎక్స్ రోడ్డు వరకు హైదరాబాద్‌లో అంతర్ భాగంగా మారింది. రోడ్లన్నీ రద్దీగా మారడంతో గంటల సమయం రవాణాకే పోతుంది. మియాపూర్ నుంచి సంగారెడ్డి ఎక్స్ రోడ్ మీదుగా సదాశివపేట వరకు మెట్రో లైన్ విస్తరించాలనే డిమాండ్ ప్రజల్లో బలంగా ఉంది. ప్రజల పక్షాన మెట్రో విస్తరణ కోసం సీపీఐ(ఎం) పాదయాత్ర చేయడం, బడ్జెట్ సందర్భంగా ఆందోళనలు చేయడంతో ఎమ్మెల్యే జగ్గారెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించారు. మెట్రో లైన్ విస్తరణ డిమాండ్ ప్రజా ఉద్యమంగా మారనుంది.

మియాపూర్ నుంచి సదాశివపేట వరకు మెట్రోలైన్ విస్తరించి రైళ్లు నడపాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. మియాపూర్, ఆల్విన్ ఎక్స్‌రోడ్డు, చందానగర్, లింగంపల్లి(బీహెచ్ఈఎల్), బీరంగూడ, పటాన్‌చెరు, ముత్తంగి, ఇస్నాపూర్, రుద్రారం, లక్డారం, గణేష్‌గడ్డ, కంది, సంగారెడ్డి ఎక్స్‌రోడ్డు, మల్కాపూర్, పెద్దాపూర్, నందికంది, సదాశివపేట వరకు 48 కిలో మీటర్లు మెట్రోలైన్ విస్తరించాలని ప్రజల కోరుతున్నారు. 48 కిలో మీటర్ల మేర మెట్రో రైళ్లు నడిపితే రవాణా సదుపాయం మెరుగుపడుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. లింగంపల్లి నుంచి సంగారెడ్డి వరకు అనేక విద్యా సంస్థలు, కంపెనీలు, ఆఫీసులు, అపార్ట్‌మెంట్స్, కాలనీలు, వాణిజ్య సముదాయాలు విస్తరించాయి. అంతర్జాతీయ విద్యా సంస్థ అయిన ఐఐటీ హైదరాబాద్ కంది సమీపంలో ఉంది. విదేశాలతో పాటు దేశ వ్యాప్తంగా వచ్చిన విద్యార్థులు ఐఐటీలో చదువుతున్నారు. సయుక్త ఇంటర్నేషనల్ స్కూల్ నడుస్తుంది. ఇక్రిషాట్ లాంటి వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఉంది. సంగారెడ్డిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల, జేఎన్‌టీయూ విద్యా సంస్థ ఉంది. అంతర్జాతీయంగా పేరున్న తోషిభా కంపెనీతో పాటు శాండ్విక్, అరవింద ఫార్మా కంపెనీలున్నాయి. పదుల సంఖ్యలో బీర్ల తయారీ కంపెనీలు, ఫార్మా, కెమికల్ ఫ్యాక్టరీలున్నాయి. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో పాటు విద్యార్థులు నిత్యం హైదరాబాద్ నుంచి సంగారెడ్డి వరకు ప్రయాణిస్తున్నారు. గణేష్ గడ్డలో దేవాలయం, ఏకశిల శనేశ్వరం విగ్రహం, వైకుంఠపురం దేవాలయం, పసల్‌వాదీలో ఉన్న మహా ప్రాశస్త్య వంటి పుణ్యక్షేత్రాల దర్శనం కోసం నిత్యం వేలాది మంది వస్తుపోతున్నారు. హైదరాబాద్-ముంబయి జాతీయ రహదారి, కంది-నాందేడ్ ప్రధాన రహదారి విస్తరించి ఉన్నాయి. దీంతో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి నిత్యం హైదరాబాద్‌కు వేలాది బస్సులు, కార్లు, లారీలు ఇతర వాహనాలు నడుస్తున్నాయి. ముంబయి హైవే నిత్యం రద్దీగా ఉండడంతో బస్సుల్లో ప్రయాణం కోసం గంటల సమయం పడుతోంది. విద్యార్థులు, ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, సాధారణ ప్రయాణికులు రోజూ హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. ఆర్టీసీ బస్సులు ఎన్ని నడిచినా ప్రయాణికుల రద్దీని తట్టుకోలేకపోతున్నాయి. ట్రాఫిక్ జామ్‌తో గంటల సమయం పడుతోంది.మెట్రోలైన్ విస్తరించి రైళ్లు నడిపితే లక్షలాది మందికి ప్రయాణాలు సులభతరం అవుతాయని వివిధ రాజకీయ పార్టీలు కోరుతున్నాయి.

మెట్రోలైన్ విస్తరణ కోసం సీపీఐ(ఎం) ఉద్యమం

సంగారెడ్డి జిల్లాతో పాటు మెదక్ జిల్లా ప్రజల ప్రయాణ సౌకర్యం కోసం మియాపూర్ నుంచి సదాశివపేట వరకు మెట్రో లైన్ విస్తరించి రైళ్లు నడపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు పాదయాత్ర నిర్వహించారు. సీపీఐ(ఎం) చేసిన పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందన లభించింది. సంగారెడ్డి జిల్లాకు చెందిన వివిధ వర్గాల ప్రజలు పాదయాత్రను స్వాగతించారు. మెట్రో విస్తరణ కోసం నిధులు కేటాయించాలని కోరుతూ పలుమార్లు ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలిచ్చారు. బడ్జెట్ సందర్భంగా నిధులివ్వాలని ఆందోళనలు చేశారు. సీపీఐ(ఎం) చేసిన పాదయాత్ర, వినతులు, ఆందోళన ప్రభావంతో స్థానిక ఎమ్మెల్యే జగ్గారెడ్డి కూడా మెట్రో విస్తరణ గురించి మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో జగ్గారెడ్డి మియాపూర్-సదాశివపేట వరకు మెట్రో లైన్ విస్తరించాలని ప్రస్తావించారు. నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ(ఎం) పాదయాత్ర, ఆందోళనలు, వినతుల ప్రభావంతో ఎమ్మెల్యే పలుమార్లు మెట్రో విస్తరణ గురించి మాట్లాడడమే కాకుండా ప్రజా ఉద్యమంగా మారే పరిస్థితి నెలకొంది. ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు కూడా మెట్రో లైన్ విస్తరణ కోసం ఆందోళనలు చేయాలని బావిస్తున్నారు. ప్రజలు కూడా తమ వంతుగా ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకు ఏదో రూపంలో మెట్రో విస్తరణ కోసం కదిలే అవకాశంలేకపోలేదు.

మెట్రో విస్తరణకు నిధులివ్వాలి..



మియాపూర్-సదాశివపేట వరకు మెట్రో లైన్ విస్తరించేందుకు నిధుల్ని మంజూరు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశాం. పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వరకు పాదయాత్ర చేశాం. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లు ప్రవేశపెట్టే సందర్భంగా నిధులు కేటాయించాలని ఆందోళన చేశాం. కలెక్టర్, ప్రజాప్రతినిధులకు వినతులిచ్చాం. మెట్రో రైళ్లు నడపాల్సిన అవసరముంది. సంగారెడ్డి పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందింది. ఐఐటీ, ఇక్రిషాట్, జేఎన్‌టీయూ, మెడికల్ కళా శాలలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ కంపెనీలెన్నో ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సదాశివపేట వరకు మెట్రో విస్తరణ కోసం నిధులివ్వాలని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతాం.

– గొల్లపల్లి జయరాజు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంగారెడ్డి

కేసీఆర్ ఈ మట్టి బిడ్డ కావడం గర్వకారణం

- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

కేసీఆర్ ఈ మట్టి బిడ్డ కావడం మనకు గర్వకారణమని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ కారణజన్ముడిగా, చిరస్మరణీయుడుగా, ప్రజల తల రాతలు మార్చే మహనీయుడుగా, మహా నాయకునిగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు, ఉద్యమకారుల మధ్య నేడు జన్మదిన వేడుకలు నివహిస్తున్నామన్నారు. కానే కాదు, రానే రాదు అన్న తెలంగణా రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించి చూయించాడన్నారు. రైతు బంధు, బీమా పథకాలు దేశానికి ఆదర్శమని, తెలంగాణ ప్రజలు ఆత్మ గౌరవం తో బ్రతికేలా కెసిఆర్ కృషి చేశాడన్నారు. రూ.65వేల కోట్లు రైతుబంధు కోసం బడ్జెట్ లో కేటాయింపులు చేశారని, అభివృద్ధిలో, సంక్షేమంలో తెలంగాణను కేసీఆర్ ముందుచాడన్నారు. రాష్ట్ర ప్రజల పక్షాన సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. జెడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, నాయకులు సంపత్ రెడ్డి పాల్గొన్నారు.



ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లో..

సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో మొక్కలను నాటారు. మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ రామచంద్రరావు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభాకర్ వర్మ, జంగిటి కనకరాజు, గుండ్ల యోగి, సత్తయ్య, బందారం రాజు, ఎల్లం, శ్రీను, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

నదినే మళ్లించిన కారణజన్ముడు కేసీఆర్

- ఒకప్పుడు నీళ్లకోసం కరువు.. నేడు వేసవిలోనూ అలుగులు
- మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ-తొగుట

ఒకప్పుడు ఈ ప్రాంతం గుక్కెడు నీళ్లకోసం ఎంతో ఇబ్బందులు పడేది.. అలాంటిది కాళేశ్వరం ద్వారా నదినే మళ్లించి ఎండకాలంలో కూడా అలుగులు పారేలా చేసిన సీఎం కేసీఆర్ నిజంగా కారణజన్ముడేనని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి మల్లన్నసాగర్ ప్రాజెక్టు నుంచి దుబ్బాక కెనాల్‌కు శుక్రవారం మంత్రి నీటిని విడుదల చేశారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఒకనాడు దుబ్బాక ప్రాంతంలో గుక్కెడు నీళ్ల కోసం ఎంతో ఇబ్బందులు పడేవారన్నారు. సీఎం కేసీఆర్ కృషి ఫలితంగా కాళేశ్వరం జలాలు నేడు దుబ్బాకలో జలాజలా పారుతున్నాయన్నారు. దుబ్బాక కెనాల్ ద్వారా తొగుట, మిరుదొడ్డి, దుబ్బాక, సిద్దిపేట, ముస్తాబాద్, గంబిరావ్‌పేట వరకు దాదాపు 91 చెరువులకు నీళ్లు నింపుతున్నామన్నారు. ప్యాకేజీ 12 కింద 1లక్ష10 వేల ఎకరాలకు ఆయకట్టు ఉందని తెలిపారు. ఈ కాలువ కింద దాదాపు 257 చెరువులకు ఉన్నాయన్నారు. కానీ ఇప్పుడు నీళ్లు ఇచ్చేది 91 చెరువులకు మాత్రమేనని.. అందరూ సహకరిస్తే 257 చెరువులకు నీళ్లు తీసుక వెళ్లేందుకు అవకాశం ఉందన్నారు. అందు కోసం స్థానిక సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, స్థానిక నాయకులు చొరవ తీసుకొని రైతు సోదరులతో మాట్లాడి భూములిస్తే లక్షా10 వేల ఎకరాలకు నీళ్లు తీసుకుపోయేందుకు వీలు పడుతుందన్నారు.గంట తర్వాత దుబ్బాక కెనాల్ నుండి రామయంపేట కెనాల్‌కు ఎంపీ నీళ్లు వదులుతారని పేర్కొన్నారు. రైతుల పంటలు ఎండోద్దని రోజుకు 30 కోట్ల కరంట్ కొని రైతులకు బావి కాడా, బోరు కాడా ఉచితంగా నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామన్నారు. ఉచిత కరంట్ మీద తెలంగాణ ప్రభుత్వం దాదాపు 50 వేల కోట్లు రూపాయలు రైతుల కోసం ఖర్చు పెట్టిం దన్నారు. రైతు బంధు కోసం రూ.65 వేల కోట్లు, రైతు బీమా కోసం 5300 కోట్లు, చెక్కు డ్యాముల నిర్మా ణం కోసం 2 వేల కోట్లు ఖర్చు పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రాధాకృష్ణ రోజా శర్మ, ఈ ఎన్సి హరే రాం, ఇరిగేషన్ అధికారులు, పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరిక్రిష్ణ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రైతు బంధు మండ ల అధ్యక్షుడు బోధనం కనకయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్‌లు గంగని గళ్ళమల్ల య్య, తోయేటి ఎల్ల య్య, బొడ్డు నర్సింలు,ఎంపీటీసీలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్,సర్పంచ్‌లు, తాజా, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ ప్రధాని కావాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచేలా కృషి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాబోయే రోజుల్లో ప్రధాని కావాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కాజీపూర్ గ్రామంలో సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ గ్రామ కమిటీ, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తలపెట్టిన సర్వజన సంకల్ప పాదయాత్రను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కాజీపూర్ గ్రామం నుండి యాదాద్రి వరకు ఈ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. కేసీఆర్ ప్రధాని కావాలని బీఆర్ఎస్ కార్యకర్తలు తలపెట్టిన సంకల్ప పాదయాత్ర హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న కేసీఆర్, దేశ ప్రధాని అయితే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. నిత్యావసర ధరలు పెంచి సామాన్యుడిపై భారమోపుతున్న బీజేపీ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మిరుదొడ్డి వ్యవసాయ కమిటీ చైర్మెన్ వల్లాల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, పీఏసీఎస్ దుబ్బాక చైర్మెన్ కైలాస్ మల్లారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దుబ్బరాజం, బోయ శ్రీనివాస్, నాగరాజు, చిరంజీవి, పెరిక, మమత మదన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేశంలోనే విజన్ ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్
- ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు
- చిట్కుల్లో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశంలోనే విజన్ ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నీలం మధు ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం ఎన్ఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. దేశ్ కీ నేతగా దేశ రాజకీయాల్లో కీలక ఘట్టాన్ని రూపొందించబోయే మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. కుల, మతాలకు అతీతంగా రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతుభీమా, రైతుబంధు షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి 24 గంటలు కరెంట్ వంటి పథకాలు దేశంలో అమలయ్యేలా చూస్తున్న గొప్ప నాయకుడన్నారు. కాళేశ్వరం నీటితో వందల ఎకరాలు సస్యశ్యామలం చేసిన ఘనత మన ముఖ్యమంత్రి అన్నారు. దేశానికి ఏం చేస్తారని చాలామంది వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని, గతంలో కూడా తెలంగాణ రాష్ట్ర సాధన లో ఎన్నో కష్టాలు కోర్చి ప్రత్యేక తెలంగాణ సాధించారన్నారు. ఈసారి కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ఆశీర్వదిస్తారని ఆయన తెలిపారు. పొట్టి నారాయణ రెడ్డి, సిహెచ్ వెంకటేష్, మురళీ, రాజ్ కుమార్, వెంకటేశ్, ఎండీ ఖదీర్, గారెల మల్లేష్, నారబోయిన శీను, సత్య నారాయణ, మన్నే రాములు,గోపాల్, మహేష్, భాస్కర్, శ్రీనివాస్ ఎన్ ఎం ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



టి.బి వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్టులు అందజేత

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.రాజేశ్వరి ఆదేశాల మేరకు ప్రధానమంత్రి టి.బి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే గృహం వద్ద ఎమ్మెల్యే జయప్రకాష్ రెడ్డి టి.బి వ్యాధి గ్రస్తులను దత్తత తీసుకున్నారు. వారికి 6 నెలలు పోషకాహారం అందిస్తామని నిర్మల జయప్రకాశ్ రెడ్డి తెలిపారు. నిర్మల జయప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా టి.బి వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్టులు అందించినట్టు అరుణ తెలిపారు. అనంతరం నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. క్షయ వ్యాధికి పట్ల భయప డాల్సిన అవసరం లేదన్నారు. సకాలంలో మందులు వాడడం వల్ల క్షయ వ్యాధి తగ్గిపోతుందన్నారు. పోషకాహారం ద్వారా కూడా టి.బి తొందరగా నయం అవుతుందన్నారు. తదనంతరం అరుణ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ.. రెండు వారాల పాటు దగ్గుతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకూడదన్నారు. దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో తెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా క్షయ వ్యాధిని 2025 నాటికి పూర్తిగా నిర్మించాలన్నారు. జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్వై జర్ విష్ణు వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. క్షయ వ్యాధిగ్రస్తుల దత్తతకు జిల్లా లో దాతలు ముందుకు రావాలని కోరారు. ఇతర దాతలు ఎవరై నా కనీసం ఒక్క టి.బి వ్యాధి గ్రస్తున్ని దత్తత తీసుకోవాలన్నారు.



సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-తొగుట

కుల, మతాలకు అతీతంగా అందరి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని.. ఆయన దేశ ప్రధాని అయి ప్రజలందరికీ సేవలందించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని రాంపూర్ శ్రీ మదనానంద శారదా క్షేత్రంలో సీఎం ఆయు ఆరోగ్యాలతో కల కాలం చల్లగా ఉండాలని కోరుకున్నారు. ప్రధాని కావాలంటూ ప్రత్యేక అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తొగుట కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థు లతో కలిసి కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ కు జన్మది నోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థిను లకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమల కొమురయ్య,వైస్ చైర్మన్ కంది రాం రెడ్డి,పిఏసీఎస్ వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి, సర్పం చుల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి,కో అప్షన్ సభ్యులు ఎండి కలీమోద్దీన్, ఎంపీటీసీలు వేల్పుల స్వామి, కొమ్ము శరత్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మహిళా డీలర్లపై గోదాం ఇన్చార్జి వేధింపులు

నవతెలంగాణ-జహీరాబాద్

బియ్యం సక్రమంగా సరఫరా చేయకుండా గోదాం ఇన్చార్జి రాజశేఖర్ తరచుగా వేధింపులకు గురి చేస్తున్నాడని జహీరాబాద్ సివిల్ సప్లయ్ వేర్‌హౌస్ మహిళా డీలర్ స్వాతి కంటతడి పెట్టారు. శుక్రవారం స్థానిక పాత్రికేయులతో ఆమె మాట్లాడుతూ.. రాజశేఖర్ గోదాం ఇన్చార్జిగా వచ్చిన అనంతరం రకరకాలుగా వేధిస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయమై గతంలో తాసిల్దార్‌కు, ఉన్నత అధికారులకు కూడా ఫిర్యాదు చేశామన్నారు. అయినప్పటికీ ఆయన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పలువురు యూనియన్ నాయకులను తమ చేతిలో పెట్టుకొని వారి సూచనల మేరకే ఇబ్బందుల గురి చేస్తున్నాడని ఆరోపించారు. తమ దుకాణానికి షాపు నంబర్ టౌన్ 49కి అదనపు కోటా కేటాయింపు సందర్భంగా ప్రతి నెలా వేధింపులకు గురి చేస్తుండగా, పట్టణంలోని ఇతర దుకాణాలకు వెంటనే బియ్యం సరఫరా చేయగా దుకాణానికి బియ్యం సరఫరా చేయడంలో జాప్యం జరుగుతోందన్నారు. రేషన్ కార్డుదారులకు ఆన్‌లైన్‌లో పంపిణీ చేస్తుండగా, సరుకులు ఆలస్యంగా పంపిణీ చేయడంతో ఇబ్బందులు పడుతున్నా మన్నారు. గోదాం ఇన్‌ఛార్జ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.




కార్యకర్త వివాహ వేడుకలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

గోటిగార్‌పల్లికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తిమోతి వివాహం శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వేడుకలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ కుమార్, బీఆర్‌ఎస్ మొగు డంపల్లి మండల మాజీ అధ్యక్షులు నారాయణ యాదవ్, బీఆర్ ఎస్ జహీరాబాద్ మండల అధ్యక్షులు రాములు యాదవ్, సీనియర్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దిన్, మాజీ జడ్పీటిసి మనెమ్మా, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షుడు బంగారి సురేష్, సర్పంచ్‌లు రాజు, మహిపాల్ బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దిన్, ఇజ్రాయేల్ బాబీ, బండి మోహన్, శివప్పా, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హత్నూర

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి అన్నారు. హత్నూర మండలంలోని కాసాల గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ఆమె పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేసి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సౌకర్యాలు ఏర్పాట్లు ఎలా ఉన్నాయని.. కంటి పరీక్షలు చేసుకోవడానికి వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందత్వ నివారణ కోసం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను విజయవంతం చేయాలని వైద్యులను కోరారు. సర్పంచ్ రాణి రామచంద్ర రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశం గుప్త, పీఏసీఎస్ డైరెక్టర్ రావులకోరి వెంకటేష్, నాయకులు సత్యంగౌడ్, ఇంద్రశేఖర్‌రెడ్డి, అర్జున్, శ్రీశైలం, సెక్రెటరీ నవీన్ రెడ్డి, శాలివాహన సంఘం అధ్యక్షులు కుమ్మరి పెంటయ్య, బలరాం, డాక్టర్లు, అంగన్వాడీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసే.. బీఆర్‌ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్‌ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. మొగుడంపల్లి మండలంలోని విట్టునాయక్ తాండాగ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, మూడ్ సుభాష్, అర్.సుభాష్, అర్.వినోద్, ఎం.బబ్లూలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా.. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ కేశు, ఎంపీటీసీ చందు, ఉప సర్పంచ్ శంకర్, కేసు, దర్శు నాయక్, కిషన్, రాజు, సర్పంచ్ ఉమేశ్ లాల్ తదితరులు ఉన్నారు.

శోభాయాత్రకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-నారాయణఖేడ్

శివాజీ మహారాజ్ 391వ జయంతి సందర్భంగా రేపు(ఆదివారం) నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించే శోభాయాత్రకు రావాలని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి, ఆయన తనయుడు రోషన్‌రెడ్డిని శుక్రవారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ జిల్లా నాయకులు ప్రశాంత్, జగదీష్, సంతోష్, నీలేష్‌తో పాటు తదితరులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టి.బి రహిత సమాజాన్ని నిర్మిద్దాం



నవతెలంగాణ-సంగారెడ్డి

బ్రేకింగ్ ద బారియర్స్ ప్రాజెక్టు, క్షయ వ్యాధి నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని స్పెక్ట్రా స్కూల్‌లో శుక్రవారం క్షయ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రేకింగ్ ద భారీయర్స్ ప్రాజెక్ట్ సంగారెడ్డి కోఆర్డినేటర్ నర్సింలు మాట్లాడుతూ.. కొద్ది నెలలుగా చిన్న పిల్లలకు, 15ఏండ్లలోపు వాళ్లలోనూ టి.బి లక్షణాలు కనబడుతున్నాయన్నారు. కాబట్టి ప్రతీ ఒక్కరూ టి.బిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిళ్ళు చలిచెమటతో కూడిన జ్వరం, ఆకలి మందగించి బరువు తగ్గిపోవడం లాంటివి టి.బి లక్షణాలుగా గుర్తించాలన్నారు. టి.బి పట్ల అవగాహనతో ఉండి టి.బి రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రేకింగ్ ద బారియర్స్ కోఆర్డినేటర్ కృష్ణ, స్పెక్ట్రా స్కూల్ ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నిధుల మంజూరీ పట్ల హర్షం



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చొరవతో నిధులు మంజూరు అవ్వడం పట్ల.. బీఆర్‌ఎస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. రాజనర్సింహ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వారు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈజీఎస్ నుంచి రెండు కోట్ల ఐదు లక్షలు, ఎస్‌డిఎఫ్ నిధుల నుండి నాలుగు కోట్ల 20 లక్షల నిధులను మంజూరు ఎమెల్యే మంజూరు చేయించారన్నారు. నిధులు మంజూరైన గ్రామాలన్నింటిలో సిసి రోడ్లను త్వరలో ప్రారంభిస్తామని వరం చైర్మెన్ వీరారెడ్డి తెలిపారు. అనంతరం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్రి అపర్ణ, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు ఎంపీపీ భర్త పత్రి నర్సింలు, సర్పంచులు కయుంపాషా, దీప్లా నాయక్, నారాయణ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్ధి రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు



నవతెలంగాణ-కొండాపూర్

రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మెన్ చింత ప్రభాకర్ అనారోగ్యం నుంచి త్వరగా కోలుకు.. ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని మండల కేంద్రంలోని చర్చిల్లో పాస్టర్లు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోజ్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎం విటల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రుక్మద్దీన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ ఎల్ శ్రీకాంత్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు సత్యానందం, ప్రేమానందం, నాగేష్, ప్రవీణ్ కుమార్, నర్సింలు, కె పాండు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాయల జాతరకు ఖేడ్ నుంచి రోజుకు 20 బస్సులు



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఏడుపాయల జాతరకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నారాయణఖేడ్ డిపో నుంచి రోజుకు 20 బస్సులను నడిఎస్తున్నామని డిపో మేనేజర్ మల్లేశయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 21వరకు ఈ ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. ప్రయాణికుల రద్దీ పెరిగితే మరిన్ని బస్సులను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలన్నారు. అనంతరం సంగారెడ్డి రీజినల్ మేనేజర్ సుదర్శన్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ దైవాదినం, మెదక్ డిపో మేనేజర్ రవిచందర్ ఏడుపాయల జాతర క్యాంపులో బొడుమెట్‌పల్లి శంకరంపేట్, నారాయణఖేడ్ జాతర స్పెషల్ బస్సుల గురించి చర్చించారు. ఆర్టీసీ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది, మార్కెటింగ్ సెల్ ఇంచార్జ్ పాండు పాల్గొన్నారు.

సరైన స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించండి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

సరైన స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని శుక్రవారం ఎస్సీ కాలనీకి చెందిన యువకులు మున్సిపల్ కమిషనర్ కి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలనుకుంటున్న స్థలంలో తలారోని బొంద ఉండేదని.. దాన్ని ఊర్లో ఉన్న చెత్త నింపి సదరం చేశారన్నారు. ఇక్కడ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తే.. స్మశాన వాటికకు శవాలను మోసుకెళ్లడానికి, అత్యవసర వాహనాలు రావడానికి ఇబ్బందిగా ఉంటుందన్నారు. దీని దృష్టిలో పెట్టుకొని సరైన స్థలం ఎంపిక చేసి, అందరికీ ఆమోదయోగ్యమైన స్థలంలో కమిటీ హాల్ నిర్మించాలని వారు మున్సిపల్ కమిషనర్‌ని కోరారు. సాయిలు, జీతయ్య అమృత, మంజుల, దుర్గమ్మ సంతోష్, డానియల్, జోసఫ్, నాగమణి,ఎం విజయ్, సిహెచ్ నిర్మలా, బి.రుక్కమ్మ,బి.జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బీజేపీని బలోపేతం చేయాలని పార్టీ జిన్నారం మండలాధ్యక్షుడు బండి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం గడ్డపోతారం గ్రామంలో శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ౧ శక్తి కేంద్రం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్, నియోజకవర్గ కోఆర్డినేటర్ గోదావరి అంజి రెడ్డి హాజరయ్యారు. వారితోపాటు జిన్నారం మండల కోఆర్డినేటర్ అంగడి బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు లక్ష్మణరావు, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు సాయికుమార్, మండల యువ మోర్చా అధ్యక్షులు భాను కిరణ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొనానరు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సీఎం కేసీఆర్ పేరుమీద ఉదయాన్నే ఆలయాల్లో పూజలు, చర్చిల్లో ప్రార్థనలు చేశారు. చెట్ల నాటడం, రక్తదానాలు, రోగులకు పండ్ల పంపిణీ, అన్నదానం లాంటి కార్యక్రమాలను చేపట్టారు. హత్నూరలో సునితమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు, ఆటో డ్రైవర్‌లకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-హత్నూర

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను హత్నూర మండలంలోని దౌల్తాబాద్(కాసాల)లో ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మెన్ దేవేందర్ రెడ్డి, జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మెన్ దుర్గారెడ్డి, బీఆర్‌ఎస్ కెవి.శివ శంకర్ రావు పాల్గొని.. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా కేసీఆర్ జన్మదినం సందర్భంగా సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో న్యూరో హాస్పటల్ సహకారంతో పంచాయతీ కార్మికులకు, ఆటో డ్రైవర్లకు ఉచితంగా హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ.. హెల్త్ కార్డు వల్ల వైద్య ఖర్చులలో 50శాతం సబ్సిడి న్యూరో హాస్పిటల్‌లో లభిస్తుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. సాగుకు 24 గంటల కరెంటు ఇవ్వడంతో పాటు ఇంటింటికి భగీరథ నీళ్ల, ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, బాలింతలకు కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. న్యూరో హాస్పిటల్ ఎండి కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి, నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సత్యం గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు రాజేందర్, గొల్ల కృష్ణ, ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు కుంట మీది వీరేశం, తెలంగాణ జాగృతి అధ్యక్షులు దండు ప్రవీణ్ రావు, వడ్డేపల్లి ఉపసర్పంచ్ సురేష్ గౌడ్, వీరేశంగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జహీరాబాద్ : దేశానికి సేవ చేయాల్సిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఎంపీ బీబీ పాటీల్ అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో కలసి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర నాయకులు మహమ్మద్ తన్వీర్, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్, గోవర్ధన్ రెడ్డి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పట్టణంలోలోని గవర్నమెంట్ ఆస్పత్రిలో ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బస్ స్టాండ్ ఎదుట కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటల్లాడుతూ.. ఆకలిచావులు, ఆత్మహత్యలు లేని తెలంగాణ రాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తెచ్చారన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మొహిఉద్దిన్, పార్టీ మండలాధ్యక్షుడు ఎంజీ రాములు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మొహమ్మద్ తంజిం, ముత్యాల చందు, ముర్లి కృష్ణ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్పా, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ కౌన్సిలర్ లు మోతిరం, నామ రవికిరణ్, జహంగీర్, మొహమ్మద్ యూనిస్, రాములు నేత, అబ్దుల్లా, మోహన్, పట్టణ మహిళ అధ్యక్షురాలు మంజుల, మాజీ జెడ్పీటీసీ మనెమ్మ, రమాదేవి, ఆస్పత్రి సూపరింటండెంట్ శేషు బాబు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : బీఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షులు, సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వీరభద్ర ఆలయంలో గురువారం సాయంత్రం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు మందుల వరలక్ష్మి రుద్ర సహిత మహా మృత్యుంజయ హెూమం నిర్వహించారు. తెలంగాణ ప్రధాత అయినా సీఎం కేసీఆర్ కలకాలం నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో నదులకే నడక నేర్పారన్నారు. అనంతరం స్థానిక శిశుగృహాలో చిన్నారులకు అవసరమైన సరుకులు అందజేశారు. కేక్‌కట్ చేసి సంబరాలు జరిపారు. డాక్టర్ శిల్ప, ప్రభాకర్, బీఆర్‌ఎస్, ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ స్టేడియంలో పెద్ద ఎత్తున సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అందులో భాగంగా పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం ప్రారంభించారు. సీఎం ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పట్నం మాణిక్యం, బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతిననిధులు కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వచ్చే ఏడాది సీఎం పుట్టినరోజు వేడుకలను ఇదే అంబేద్కర్ స్టేడియంలో 50వేల మందితో నిర్వహిస్తామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపిన వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని.. దేశవ్యాప్తంగా ఈ సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కేసీఆర్ ప్రధానమంత్రి కావాలన్నారు. బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బీరయ్యయాదవ్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టరు శ్రీహరి, ఎంఏ.హకీం మందుల వరలక్ష్మి, వైఎస్ఆర్ సీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, వికలాంగుల రాష్ట్ర అధ్యక్షురాలు జుబేదా బేగం, బీఆర్ ఎస్ జిల్లా నాయకులు ప్రేమనందం, భిక్షపతి, రాజేందర్ నాయక్, శేకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం శిబిరం, అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రార్థనా మందిరాల్లో పూజలతో మొదలు పెట్టి, సంగారెడ్డిలోని ఆత్మకూర్ నాగేష్ క్యాంప్ ఆఫీస్ వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి దాదాపు 130 మంది రక్తదానం చేశారు. తర్వాత కేక్ కట్ చేసి అందరూ సంబరాలు చేసుకున్నారు. క్యాంప్ ఆఫీస్ వద్ద దాదాపు 500 మందికి అన్నదాన కార్యక్రమం చేశారు. ఆత్మకూర్ నాగేష్ మాటాడుతూ.. కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించి ప్రధాన మంత్రి కావాలని ఆకాంక్షించారు. బీఆర్‌ఎస్ కొండాపూర్ అధ్యక్షులు విట్టల్, గోవర్ధన్ రెడ్డి పట్టణ నాయకులు కృష్ణ,తిరుపతి రెడ్డి, సదాశి వపేట మండల నాయకులు విజయ్ భాస్కర్, అబ్దుల్ నబి ,అహ్మద్, నర్సింలు, బక్కప్ప, అనిల్, దేవిసింగ్ మొదలైన వారు పాల్గొన్నారు.

నారాయణఖేడ్ : పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఖేడ్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ చొరవతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో ఉన్నాయన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్ మరియు తెల్లాపూర్ మున్సిపాల్టీ పరిధిలో శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్పొరేటర్లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని పలు కాలనీలలో వివిధ కార్యక్ర మాలను నిర్వహించారు. కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ, అనంతరం కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే అభివృద్ధి పథంలో నడుస్తున్నదని అన్నారు. దీనికి కారణం ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలిపారు. మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు వివిధ కాలనీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలలో చైర్మన్ లలితా సోమిరెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కంది : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బీఆర్ ఎస్ నాయకులు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ నరహరిరెడ్డి, జెడ్పీటీసీ కొండలరెడ్డి, ఎంపీపీ సరళ పుల్లారెడ్డి, సీడీసీ చైర్మెన్ కసల బుచ్చిరెడ్డి, మండలాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని మండల కేంద్రంలోని పాండురంగా స్వామి ఆలయంలో పలువురు నేతలు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ విమలా వీరేశం, బీఆర్‌ఎస్ నాయకులు నందకిషోర్, శంకర్ గౌడ్, కృష్ణ గౌడ్, ఛిల్వార్ ప్రభాకర్, రాంరెడ్డి, ఖాజా ఖాన్ పాల్గొన్నారు.

జిన్నారం : మండల కేంద్రమైన జిన్నారంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, నాయక గణం, అభిమానులు, యువకులు, విద్యార్థుల సందడి మధ్యన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, బీఆర్ ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, స్థానిక సర్పంచ్ అంతిరెడ్డిగారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ సంజీవ, జిన్నారం మండల పరిషత్ మాజీ ఎంపీపీ అధ్యక్షురాలు కుంచాల నిర్మల, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, మాజీ ఎంపీటీసీ అంత్‌రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో భారీ కేకును కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పచ్చదనం యొక్క ఆవశ్యకతను గూడెం యాదమ్మ వివరించారు. జిన్నారం మండల కేంద్రంలో ప్రధాన కూడలి మహిళల కుట్టు మిషన్ కేంద్రం వద్ద కేక్ కట్ చేసి చీరలు పండ్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ అధ్యక్షరాలు కుంచాల నిర్మల ప్రభాకర్, కాజిపల్లి సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాజేష్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం : తెలంగాణ ఉద్యమ నేత, రైతు బాంధవుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్‌ఎస్ మండల నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ముందుగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకేతకి సంగమేశ్వర ఆలయంలో ఆయన పేరుపై ప్రత్యేకమైన అభిషేకాలు నిర్వహించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మొక్కులు చెల్లించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బొగ్గుల జగదీశ్వర్, ఆలయ కమిటీ చైర్మన్ నీలా వెంకటేశం, ఎంపీటీసీ విజేందర్‌రెడ్డి, నాయకులు సంగమేశ్వర్ పాటిల్, ఎజాస్ బాబా, నాగన్న సజ్జన్, నర్సింలు పాటిల్, లక్ష్మయ్య, ప్రేమ్ పాల్గొన్నారు.

మండల ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో...

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ ప్లెక్సీని ప్రదర్శించి.. మండల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఒకరికొకరు పంచుకున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్షుడు ఈశ్వర్, ఉపాధ్యక్షుడు నాగేష్, చక్రపాణి, నర్సింలు పాల్గొన్నారు.

మునిపల్లి : కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని లింగంపల్లి గ్రామంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కమ్రుద్దీన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి, వారికి నూతన ప్లేట్లు పెన్నులు పుస్తకాలు అందజేశారు. గ్రామ అధ్యక్షుడు అప్సర్, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మునిపల్లి మండలంలోని కంకోలులో మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం మునిపల్లి ఎంపీడీవో కార్యా లయంలో ఎంపీపీ, జెడ్పిటిసి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మునిపల్లి ప్రభుత్వ ధవాఖనలో పళ్ళు పంపిణీ చేశారు. రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్, మండల పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, నవాజ్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడ మల్లికార్జున దేవస్థానంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ నందారం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. అనేక పోరాటాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణలో అనేక రకాల సంక్షేమ పథకాలను అందించిన ఘనత. కేవలం కెసిఆర్‌కి దక్కుతుందన్నారు. అనంతరం అమీన్పూర్ మున్సిపల్ పాలకవర్గం, ఆలయ కమిటీ,పలువురు బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు కలిసి పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పుల్కల్ : పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బీఆర్‌ఎస్ నాయకులు కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పుల్కల్ మండల కేంద్రంలో భారీ కేకును కట్ చేసి ఆసుపత్రిలోని రోగులకు, గర్భవతులకు, బాలింతలకు పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.ఎంపీపీ చైతన్య విజయభాస్కర్ రెడ్డి, ఆత్మ కమిటీ మండలాధ్యక్షులు యాదగిరి రెడ్డి, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, పుల్కల్ గ్రామ అధ్యక్షులు లోకేష్, మైనార్టీ మండల యూత్ అధ్యక్షులు మహమ్మద్ అబీక్, నాయకులు రాజారామ్, ఇస్మాయిల్, మల్లారెడ్డి, లక్ష్మణ్ చారి, లక్ష్మణ్, బాలు, యేసు, రత్నం, మాణిక్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ఐడిఏబొల్లారం : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక బీఆర్‌ఎస్ యువత నాయకులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని డిజైర్ సొసైటీలో 100 మంది అనాధ చిన్నారులకు యువత నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో చాక్లెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేశారు. చిన్నారుల కరతాల ధ్వనుల మధ్య జయహో కేసీఆర్ అంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక యువత నాయకులు రాజ్‌గోపాల్ (బొల్లారం మున్సిపల్ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు),చక్రపాణి (మున్సిపల్ బిసి సెల్ అధ్యక్షులు), చంద్రారెడ్డి, వెంకటయ్య, తిరుపతి, నాగిరెడ్డి, జంగిరెడ్డి, రవితేజ, శ్రీను, వర్మ, మధు, జైరాం, సాయి, సొసైటీ నిర్వాహకులు, చిన్నారులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో ఆలయ అర్చకులు సీఎం కేసీఆర్ పేరు మీద వినాయక స్వామివారికి అభిషేకం, అర్చన.. సీఎం కుటుంబ సభ్యుల పేరుపై వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే డప్పుర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. న్యాల్‌కల్ ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ ఎస్వీ యువ నాయకుడు ముస్తఫా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వేడుకలు నిర్వహించిన వారిలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, రేజింతల్ సర్పంచ్ కుతుబుద్దీన్, డప్పుర్ సర్పంచ్ రవి కుమార్, రేజింతల్ మిట్టన్న, జుబేర్, నసీర్, యునుస్, డప్పుర్ నాయకులు అశోక్, మల్లన్న, హనుమంతు తదితరులున్నారు.

సదాశివపేట : బీఆర్‌ఎస్ సదాశివపేట టౌన్ అధ్యక్షుడు చీల మల్లన్న ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ వేడుకల్లో పురపాలక సంఘం వైస్ చైర్మన్ చింత గోపాల్ పాల్గొని మల్లన్నతో కలిసి మాట్లాడారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ కేసీఆర్ తిరుగులేని నాయకుడిగా ఎదుగుతాడన్నారు. కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, యువత అధ్యక్షుడు బిట్ల ప్రేమ్ కుమార్ బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ సాతాని శ్రీశైలం, ఆదోని చంద్రశేఖర్, జున్ను, సోము ,మోబిన్, జి టి ఆర్ డెవలపర్ గారెలు తుల్జారాం, బీఆర్‌ఎస్ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సదాశివపేట మండల పార్టీ తరపున కేక్ కట్ చేసి పటాకులు కాల్చి సంబరాలు జరిపారు. మండలలాధ్యక్షులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఎంపీపీ తొంట యాదమ్మ కిష్టయ్య రైతు బంధు అధ్యక్షులు పట్లోళ్ల అమరేందర్ రెడ్డి, సొసైటీ చైర్మెన్ రత్నాకర్ రెడ్డి, మండల కార్యదర్శి అరిఫోద్దీన్, ఎంపీటీసీలు సునీత సుధాకర్, సంతోష్ గౌడ్, అల్లం లలిత, అహ్మద్, సర్పంచులు శేఖర్ కుమార్, దశరథ్, నాయకులు మాణిక్యం శివకుమార్, గోపాల్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి,నగేష్, ఆంజనేయుల,మల్లేశం అరిపోద్దిన్, రాములు, రమేష్, చోటు మియా, అనిల్ రెడ్డి, నబి సాబ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ పిలుపుమేరకు సదాశివపేట పట్టణంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో ధూపదీప నైవేద్య అర్చక సంఘం సంగారెడ్డి జిల్లా కోశాధికారి జంగం మహేష్ స్వామి, జిల్లా జాయింట్ సెక్రెటరీ జంగం సంతోష్ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు నాగభూషం స్వామి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ గోత్రనామాలతో విశేష అభిషేక కార్యక్రమం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని.. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అర్చకులు ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని వారు తెలిపారు.

కల్హేర్ : సిర్గాపూర్‌లోని శివాజీ చౌక్ వద్ద కల్హేర్ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ సంజీవరావు పాటిల్, రాంసింగ్, జెడ్పీటీసీ నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి.. సిర్గాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల గ్రామ పార్టీ అధ్యక్షుడు యాదవ రావు పాటిల్, ఎంపీపీ గుర్రపు సుశీల, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు దుర్గ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



హత్నూర



జహీరాబాద్



జహీరాబాద్



నారాయణఖేడ్



రామచంద్రాపురం



కంది



సంగారెడ్డి



సంగారెడ్డి



ఐడిఏబొల్లారం



ఝరాసంగం



ఝరాసంగం



సంగారెడ్డి



అమీన్‌పూర్



మునిపల్లి



పుల్కల్



జిన్నారం



సదాశివపేట



మునిపల్లి



న్యాల్‌కల్



కల్హేర్

పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



నవతెలంగాణ-పాపన్నపేట : పదో తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ వెల్లడించారు ఆయన శుక్రవారం పాపన్నపేట యూసుఫ్ పేట ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా పాఠశాలల రికార్డులను పరిశీలించారు. అనంతరం నేరుగా పదవ తరగతికి వెళ్లి విద్యార్థులను పలు సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగి జవాబులను రాబట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పని తీరుపై సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 10,500 మంది విద్యార్థులు ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలు రాయబోతున్నారని వెల్లడించారు. గత సంవత్సరం రాష్ట్రంలో మెదక్ జిల్లా 11వ స్థానం సాధించిందని ఈ సంవత్సరం ఐదో స్థానం లోపల నిలవడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయన వెంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరి సింగ్, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు..

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసానికి బ్రేక్

స్టే తెచ్చుకున్న మురళీధర్ యాదవ్

నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్‌పై బీఆర్ఎస్ కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసానికి బ్రేక్ పడింది మురళీధర్ యాదవ్ టీఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్‌గా గెలిచి చైర్మన్ అయ్యారు. కొద్ది రోజుల కిందట బీఆర్ఎస్ పార్టీలో తనకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుపై విమర్శలు చేశారు. దీంతో ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం విధితమే. మురళీధర్‌యాదవ్ బీజేపీలో చేరారు. టీఆర్ఎస్ నుంచి చైర్మన్ అయిన వ్యక్తి అదే పదవిలో కొనసాగుతూ బీజేపీ రాజకీయాలు చేయడంతో ఎలాగైనా చైర్మన్ పదవి నుంచి తప్పించాలని బీఆర్ఎస్ నాయకులు ఆలోచించారు. మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితారెడ్డి బీఆర్ఎస్ కౌన్సిలర్లతో మాట్లాడి మురళీధర్‌యాదవ్‌పై అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. మురళీధర్ యాదవ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు అవిశ్వాస కాపీని అందజేశారు. అవిశ్వాసం నుంచి తప్పించుకునేందుకు అవిశ్వాస తీర్మానాన్ని ఛాలెంజ్‌గా తీసుకున్న చైర్మన్ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌ను పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ చైర్మన్గా కొనసాగుతారని అవిశ్వాసం చెల్లదని శుక్రవారం స్టే ఇచ్చారు. స్టే రావడంతో మురళీధర్ వర్గీయులు, అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

నేటి నుంచి చెల్మనాయ గుట్ట ఉత్సవాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మండలంలోని చెట్లగౌరారం గ్రామంలోని మహిమాన్విత చెల్మనాయ గుట్ట దేవస్థానంలో నేటి నుండి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ ఉపసర్పంచ్ శ్రీహరిగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని చెట్లగౌరారం గ్రామంలో అత్యంత పురాతనమైన మహిమాన్విత చెల్మనాయ స్వామి శివాలయ దేవాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శివరాత్రి సందర్భంగా శనివారం రోజు చెల్మనాయ స్వామికి ప్రత్యేక పూజలు, ఉపవాసాలు, ఆదివారం ప్రత్యేక పూజల అనంతరం ఒక్కపొద్దుల విడుపు ఉంటుందన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి తదితరులు హజరవుతున్నట్లు ఉపసర్పంచ్ శ్రీహరిగౌడ్ తెలిపారు. జాతర సందర్భంగా అధిక సంఖ్యలో ప్రజలు భక్తులు హజరౌతారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ పాలక వర్గంతో పాటు నాయకులు నరేన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రమేష్, వెంకటేస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏడుపాయల జాతర

- తెలంగాణ రాష్ట్రం తరపున పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రి హరీశ్‌రావు
- జాతర పనులు పూర్తి
- 10 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా







నవతెలంగాణ-పాపన్నపేట

ఏడుపాయల జాతర ఉత్సవాల ప్రారంభం సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి తన్నీరు హరీష్‌రావు దుర్గామాతకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. మహా శివరాత్రి సందర్భంగా జరిగే జాతరను మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డిలు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఏడు పాయలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు రోజుల పాటు ఏడుపాయల జాతర అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు వివిధశాఖల సమన్వయంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ ఎస్.బాలాగౌడ్, ఈఓ సారా శ్రీనివాస్‌లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పండుగగా అధికారింగా నిర్వహిస్తున్న జాతరకు రాష్ట్ర ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖామంత్రి శనివారం ఉదయ 9 గంటలకు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. జాతరకు చుట్టు ప్రక్కల జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి సుమారు 10 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేశామని, అందుకనుగుణంగా తగు ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. భక్తులు పవిత్ర స్నానాలాచరించుటకు సింగూరు నుంచి 0.450 టీఎంసీల నీటిని విడుదల చేయగా ఘనపూర్ ఆనకట్టకు చేరి అలుగుపారుతున్నదన్నారు. భక్తులు స్నానాలు ఆచరించుటకు వివిధ ప్రాంతాలలో 10 షవర్లు, బట్టలు మార్చుకొనుటకు తాత్కాలిక గదులు ఏర్పాటు చేశామన్నారు . త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఓవర్ హెడ్ ట్యాంక్‌ల ద్వారా, వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీటిసరఫరాకు చర్యలు తీసుకున్నామన్నారు. బ్రిడ్జిలు, నదీపరివాహక ఆరు ప్రాంతాల్లో 150 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నామని, వారికి డ్రెస్ కోడ్, టార్చిలైట్లు అందించడంతో పాటు లైఫ్ జాకెట్‌లు, లైఫ్ రింగ్స్, 22 తెప్పలు, ఒక బోటు ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ప్రధాన సమస్య పారిశుద్యమని, ఇందుకోసం జాతరను 5 సెక్టార్లుగా విభజించి ఒక్కో సెక్టార్‌లో 120 మంది పారిశుధ్యకార్మికులు, 35 మంది సూపర్ వైజర్లచొప్పున 650 పారిశుధ్య కార్మికులు, 200 మంది సూపర్ వైజర్లను నియమించి డ్రెస్‌కోడ్‌తో పాటు గ్లౌస్‌లు, మాస్కులు శానిటైజర్లు అందించామని, చెత్త సేకరణకు 280 డ్రమ్ములు, 4 ట్రాక్టర్లు, 12 స్వచ్ఛ భారత్ ఆటోలు, 4 మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. పోతంశెట్టిపల్లి నుంచి నాగ్సాన్ పల్లి వరకు రోడ్డు వరకు, ఏడుపాయలలో ఎగుడు దిగుడు రోడ్లను చదును చేసి దుమ్ము, ధూళి లేవకుండా నీటిని పిచికారీ చేస్తున్నామన్నారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా 4 ప్రాంతాలలో పార్కింగ్ ఏర్పాటు చేశామని, ప్రమాద ప్రాంతాలలో, పార్కింగ్ ప్రాంతాలలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు ప్రథమ చికిత్స అందించుటకు 12 మంది వైద్యులు, 38 మంది పారా మేడికల్ సిబ్బందితో 6 వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, మూడు 108 అంబులెన్సులు, ఒక 102 అంబులెన్స్ అందుబాటులో ఉంచుతున్నామని కలెక్టర్ తెలిపారు. అంతేగాక నది పరివాహక ప్రాంతాలలో నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేస్తున్నామని, యాంటీ లార్వా ఫాగ్గింగ్ కూడా చేయనున్నామని పేర్కొన్నారు.

విజిలెన్స్ బృంధాల ఏర్పాటు

జాతరలో ఏం.ఆర్.పి .ధరకే వస్తువులు విక్రయించేలా రెవిన్యూ, పోలీస్, అటవీ, పంచాయత్ రాజ్ శాఖల ఆధ్వర్యంలో 10 మంది సభ్యుల చొప్పున 3 విజిలెన్స్ బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పర్యవేక్షణ, తదితర పటిష్ట పోలీసు బందోబస్త్‌కు 860 మంది పోలీసుల సేవలు వినియోగిస్తున్నామని అన్నారు. అందులో ఇద్దరు డిఎస్పీలు, 20 మంది సి.ఐ.లు, 62 మంది ఎస్.ఐ.లు/డబ్ల్యూ ఎస్ ఐ లు,121 మంది ఏ.ఎస్.ఐ. లు/హెడ్ కానిస్టేబుళ్లు, 324 కానిస్టేబుళ్లు, 232 మంది హెూమ్ గార్డులు, రెండు స్పెషల్ పార్టీ టీమ్ లు తదితరులున్నారని ఆయన తెలిపారు.అంతేగాక అగ్నిమాపక శాఖ,అటవీ శాఖ, ఆబ్కారీ, పశుసంవర్ధక తదితర శాఖల ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జాతర విజయవంతానికి 80 మంది రెవెన్యూ సిబ్బందితో పాటు ఎంపిడివోలు, యంపీఓలు, మెదక్, తూప్రాన్ మునిసిపల్ కమిషనర్లు అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ చక్కటి కార్యాచరణతో ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. భక్తుల కాలక్షేపానికి మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జాతరకు రాష్ట్రప్రభుత్వం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ఈ సారి సుమారు రూ.70 లక్షల శాశ్వత పనులు చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట వాగ్వివాదం



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ బీఆర్ఎస్ నాయకుల మధ్య తోపులాట వాగ్వివాదం జరిగింది. శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అయితే కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఫోటోలు దిగుతున్న సమయంలో కొందరు మాత్రమే ముందుకు వచ్చి దిగుతున్నారని మరికొందరికి అవకాశం ఇవ్వడం లేదంటూ ఆగ్రహంతో బీఆర్ఎస్ నాయకులు ఒకరిపై ఒకరు తోపులాట చేసుకుంటూ నీవెంత అంటే నీవెంత అని ఘర్షణకు దిగారు

ఎరువుల దుకాణాలను తనిఖీ



నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట్ మండలంలోని పలు ఎరువుల, పురుగు మందుల దుఖానాలను మండల వ్యవసాయ అధికారి సతీష్ తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎరువుల పురుగు మందుల డీలర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా నాసిరకమైనా ఎరువులు, పురుగు మందులు అమ్మవద్దని డీలర్లకు సూచించారు. అలాగే ఎరువులు పురుగు మందుల నమూనాలను సేకరించి పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కి పంపించారు. పరీక్షల్లో నమునాలు నాసిరకం అని తేలితె ఎరువులు పురుగు మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గడువు ముగిసిన ఎరువులు, పురుగు మందులను తొలగించాలని తెలిపారు. మండలంలోని రైతులు కూడా లైసెన్స్ పొందిన డీలర్ వద్ద మాత్రమె ఎరువులు పురుగు మందులు విక్రయించి రశీదు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరువుల , దుకాణదారులు రాజు, శ్రీనివాస్ తదితరులు పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రధాని కావాలని తెలంగాణ భవన్ పాదయాత్ర



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ భారత దేశ ప్రధాని కావాలని సర్పంచ్ తలపెట్టిన పాదయాత్ర కేసీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ కి శుక్రవారం చేరుకుంది.మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం బొగడ భూపతి పూర్ గ్రామ సర్పంచ్ మన్నె లక్ష్మీ నారాయణ,ముగ్గురు బీఆరేస్ పార్టీ కార్యకర్తలు కలిసి కేసీఆర్ ప్రధాని కావాలని సాహసోపేతమైన పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని జోడేఘాట్ వద్ద గల కొమురం భీమ్ స్థూపం నుంచి పాదయాత్రను సర్పంచ్ మన్నె లక్ష్మీనారాయణ,సభ్యులు ప్రారంభించారు. వ్యయప్రయాసల అనంతరం కేసీఆర్ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్న సర్పంచ్ మన్నె లక్ష్మీ నారాయణ బృందానికి జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిసాదర స్వాగతం పలికారు. కేసీఆర్‌పై అభిమానంతో ఇంతటి సాహస పాదయాత్రను చేపట్టినందుకు మన్నె లక్ష్మీనారాయణ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అభినందించి శాలువా కప్పి సన్మానించారు.

చెరువు మరమ్మతులతో రైతుల్లో సంతోషం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో బండ పోసాన్ పల్లి శివారులో మూడు నాలుగు గ్రామాలకు పెద్ద చెరువు బషీర్ చెరువు రెండు తూపులు మట్టితో కూడుకపోయి నీళ్ల బయటకు వెళ్లక పంటలు ఎండు ముఖం పట్టాయి దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న రైతులు లబోదిబో మంటూ స్థానిక సర్పంచి నరేందర్ రెడ్డి ఇరిగేషన్ అధికారుల నాశ్రయించగా గత రెండు రోజుల నుంచి మరమ్మతులు నిర్వహించిన ఫలితం లేకుండా పోయింది. శుక్రవారం నారాయణఖేడ్ నుంచి గజ ఈతగాళ్లను ఇరిగేషన్ ఈఈ తీసుకువచ్చి తూము నుంచి మట్టిని తీసి నీళు వచ్చే వరకు శ్రమకోర్చి మరమ్మతులు చేయడంతో నీళ్ల బయటకు వెళ్లడంతో ఆయకట్టు దారులు సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక సర్పంచి నరేందర్ రెడ్డి కృషి వల్లె పంటలు పండే అవకాశం ఉందన్నారు

రైతు పంటల వివరాల నమోదు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని రైతు వేదికలో రైతులతో ఏఈఓ గణేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రైతులు పంట వివరాలను తెలుపాలని పంట వివరాలను చెప్పకపోతే వరి కోత వచ్చేటప్పటికి వడ్లు మార్కెట్లో అమ్మేటప్పటికీ ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. పీఎం కిసాన్, రైతు బీమా రైతు బంధు గూర్చి రైతులకు వివరించామన్నారు. రైతుల పంట పొలాల్లోకి వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. వరి పంటలో వచ్చిన పురుగు తెగుళ్ల వాటికి కావాల్సిన మందులను రైతులకు రాసివ్వడం జరిగిందన్నారు.

కేసీఆర్ పాలన దేశానికి అవసరం

- ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు
- ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



























నవతెలంగాణ-రామాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో సాగుతున్న కేసీఆర్ పాలన దేశానికి ఎంతో అవసరమని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, పెట్టుబడి సహాయంగా రైతుబంధు, అందుబాటులో ఎరువులు, విత్తనాలు కల్పిస్తూనే, పండిన పంటను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతున్న దేశంలోనే అత్యధిక వృద్ధిరేటు సాధించిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా అత్యధికంగా జీఎస్టీ రూపంలో పన్నులు కడుతున్న, తిరిగి తెలంగాణకు రావలసిన నిధులు పూర్తిస్థాయిలో రావడం లేదన్నారు. నాలుగైదు రోజుల్లో మల్లన్న సాగర్ నుంచి రామాయంపేట కాలువ ద్వారా మండల పరిధిలోని రాయలాపూర్ వంటి గ్రామాలకు కాలేశ్వరం నీళ్లు రానున్నాయని తెలిపారు. జిల్లాలో సింగూరు, మంజీరా నీటిని సక్రమంగా వినియోగించి జిల్లా ప్రజలకు తాగునీటితో పాటు, సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, మున్సిపల్ కౌన్సిలర్‌లు దేమే యాదగిరి, చిలుక గంగాధర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోచమ్మల ఐలయ్య, దేవుని రాజు, చింతల ఏసుపాల్, చింతల రాములు, దాకి శ్రీనివాస్, కర్రే రమేష్‌య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

రాష్ట్రంలోని నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ఆహర్నిషలు పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని కంటి వెలుగు కార్యక్రమంతో పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు అందించి ఆదుకుంటున్నట్టు జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ 69వ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని జడ్‌పీ క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసి వేడుకలను నిర్వహించారు. అనంతరం చెట్లగౌరారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరగని పోరాటం చేసిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఐసి మేనేజర్ కృష్ణమూర్తి, ఉమ్మడి మండలాల పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలక్రిష్ణారెడ్డి, ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, ఎంపీడీవో యాదగిరిరెడ్డి, వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం మహేశ్వర్‌ముదిరాజ్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసిలు లత వెంకట్‌గౌడ్, స్వర్ణలత వెంకటేష్, ఆత్మకమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, సర్పంచ్ మాదవరెడ్డి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే అభివృద్ధి సంక్షేమంలో ఆదర్శం తెలంగాణ

దేశంలోనే అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడమే కాకుండా సంక్షేమం అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను ఆద్శంగా తీర్చిద్దిన నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని, తెలంగాణ రాష్ట్ర సాధనలో కారణ జన్ముడుగా నిలిచాడని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ 69వ జన్మదినం సందర్భంగా శుక్రవారం రోజు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పోతరాజ్‌పల్లి వద్ద పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. స్థానిక సుబాష్ చంద్రబోస్ వద్ద కేక్ కట్‌చేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైందని అలాగే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడం, నిరుపేద ప్రజలను కూడా సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్‌రెడ్డి, ఫిషరీస్ డైరెక్టర్ గడప దేవెందర్, కౌన్సిలర్లు, నాయకులు దుర్గారెడ్డి, వెంకట్‌గౌడ్‌లతో పాటు అధిక సంఖ్యలో ప్రజలు హజరయ్యారు.

నవ తెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పంచామృతంతో అభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, పైడి శ్రీధర్ గుప్తా ,జడ్పిటిసి బబ్యా నాయక్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నాయకులు హబీబ్ ఖాన్, సాగర్, పంబల్ల బిక్షపతి ,కుమ్మరి నాగేష్, రాకేష్ గౌడ్, సూరారం నరసింహులు,సర్వే ష్. జ్ఞానేశ్వర్,రీస్ కృపాచారి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ రూరల్ : బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు నిర్వహించారు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం క్యాంప్ కార్యాలయం వద్ద సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు. మెదక్, మాత శిశు హస్పిటల్ నందు రోగులకు, ఓల్డ్ ఏజ్ హెూమ్ లో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజ గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్ నర్స లక్ష్మీనారాయణ గౌడ్,ఆర్కే శ్రీనివాస్,కో ఆప్షన్ సయ్యద్ ఉమర్,మెదక్ రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాగి. అశోక్,లింగారెడ్డి, అరవింద్ గౌడ్, సలాం, జుబేర్ అహ్మద్, చాంద్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత బంగారు తెలంగాణ బాటసారి 69 వ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు జ్యోతి సిద్ది రెడ్డి మంగ్యా నాయక్ రాజయ్య, సర్పంచులు సవిత శ్రీకాంత్, దేవ గౌడ్, యామిరెడ్డి, మైపాల్ రెడ్డి, సౌందర్య వినోద్, బి ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు పుల్ సింగ్ ,రంజానాయక్, రాజు నాయక్, శీను నాయక్, శ్రీనివాస్, రామచంద్ర రెడ్డి, గణపతి, కృష్ణ, రఘు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్ రూరల్ : సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ మెదక్ జిల్లా రెడ్ క్రాస్ సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ జిల్లా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి జీవం పోశారన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్, డిఆర్డిఏ హెచ్ఆర్ మేనేజర్ రాజేందర్ రెడ్డి, డిఆర్పి సంతోష్, రాష్ట్ర ఏపీవో సంఘం అధ్యక్షులు అంజిరెడ్డి, జేఏసీ సభ్యులు రాజేశ్వర్, జానగిరి గౌడ్, రెడ్ క్రాస్ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి మరియు రెడ్ క్రాస్ సభ్యులు గంగాధర్ ఇతర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడీవో కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మాసాయిపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో స్థానిక సర్పంచ్ మధుసూదన్ రెడ్డి ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్లో రోగులకు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ అనంతరెడ్డి ప్రతాప్ రెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి జగ్గ అశోక్ గౌడ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దుర్గ ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు

నవతెలంగాణ- కొల్చారం : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రం కొల్చారంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కౌడిపల్లి డివిజన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ దేవన్న గారి శేఖర్ ఆధ్వర్యంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరెంటు ఉమా రాజా గౌడ్, మండల టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు తుంకలపల్లి సంతోష్ రావు, మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్, బీఆర్ఎస్ యువ నాయకుడు రవితేజ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుక్కాపురం ఆంజనేయులు, పైతర ఎంపీటీసీ ఆరట్ల ఎల్లయ్య నాయకులు పాండ్రి వెంకటేశం పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట: తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీపీ ఆధ్వర్యంలో ఎంపీటీసీలు, అధికారులు అందరు కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు ఆ ఫలాలు అందే విధంగా చేస్తున్నారని , అందరి ప్రజల ఆశీర్వాదంతో కేంద్రంలో ప్రధానమంత్రి అవుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు అయిత వెంకటలక్ష్మి, గణేష్, హెూలియా, గాన్ల లతా నంద0, లక్ష్మీ రమేష్, సర్పంచులు భాస్కర్, నెల్లూరు, అధికారులు, ఐకెపి ఎపిఎం లక్ష్మీ నరసమ్మ, సీసీలు శ్వేత, రామస్వామి, అంజయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిలిపిచేడ్ : మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజా ప్రతినిధులు సంబురాలు చేసుకున్నారు. చిట్కుల్ జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల ఆవరణలో కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఎంపీపీ వినోద,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం చిట్కుల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు ,బిస్కెట్ ప్యాకెట్లు సర్పంచు గోపాల్ రెడ్డి, సోమక్కపేట్ సొసైటీ వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, ఉప సర్పంచ్ సుధాకర్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వీరస్వామి, మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు 69వ జన్మదిన వేడుకలను శుక్రవారం రేణుక ఎల్లమ్మకు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించి, కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు సీఎం కేసీఆర్ 69వ జన్మదినం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పప్పుల బాపిరెడ్డి, నిజాంపేట ఉప సర్పంచ్ బాబు, రామాయంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వై వెంకటేశం రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్, రంజిత్ గౌడ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్రెడ్డి, రజకసంఘం జిల్లా అధ్యక్షులు సంగు స్వామి, మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మావురం రాజు, బీ ఆర్ఎస్ నాయకులు పప్పుల కిష్టారెడ్డి, లక్ష్మీనరసింలు, తిప్పనగుల్ల యాదన్న, అబ్దుల్ పాషా, వెంకటస్వామి గౌడ్, బజార్ కొండ గౌడ్, బజార్ తిరుమల గౌడ్, లచ్చపేట రామగౌడ్, రాగుల బాబు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-రేగోడు: మండల కేంద్రమైన రేగోడులోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ మండల నాయకులు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా కేకును కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని బాలింతలకు పండ్లను పంపిణీ చేశారు.

నవతెలంగాణ-నిజాంపేట : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ జన్మదినం పురస్కరించుకొని మండలంలోని మండల మహిళా సమాఖ్య (డిఆర్డిఏ -సెర్ప్) ద్వారా స్థానిక శ్రీ సాయి నర్సింగ్ హెూమ్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్‌లను అందిచామని ఏపిఎం వెంకట్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్ కంప్యూటర్ ఆపరేటర్ స్వామి విఓఏ లు, మండల సీసీలు అమృత, వెంకట్రాజంలు పాల్గొన్నారు..



ఆర్మీకి ఎంపికైన జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులను ఘనంగా సన్మానించిన మంత్రి

నవతెలంగాణ-సిద్దిపేట



ఆర్మీకి ఎంపికైన జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు 14 మందిని మంత్రి హరీశ్ రావు ఘనంగా సన్మానించారు. శిక్షకులు కృష్ణ కుమార్‌ను మంత్రి ఘనంగా సన్మానించారు. ఆటల వల్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న సిద్దిపేట జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కర్రోల్ల వెంకటస్వామి గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ మారేడు రవీందర్ రెడ్డి, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెరుగు రాజనర్సు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పన్యాల రామేశ్వర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ సంఘం బాధ్యులు ఉప్పలయ్య, కనక రెడ్డి, మహేష్, రాకేష్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలం కోసం మౌన దీక్ష

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో తన ఇంటి స్థలం కోసం మౌన దీక్ష చేపట్టిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తన పేరుమీద ఉన్న భూమిని తనకు కాకుండా అడ్డుపడుతున్నారని గ్రామానికి చెందిన నర్సింహా రెడ్డి మౌన దీక్ష చేపట్టారు. సర్వే నంబర్ 666లో ఉన్న 0.30 గుంటల భూమిలో గత 20 సంవత్సరాల క్రితం బీడీ కార్మికులకు ఇండ్ల స్థలాల కోసం పట్టాలు అందించారు. అందులో తనకు కూడా 60 గజాల ఇంటి స్థలం ఉంది అందులో అదే కాలనికి చెందిన వారు మట్టి పోయించారు. అది తీయమని పలుమార్లు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని నర్సింహారెడ్డి మౌన దీక్ష చేపట్టారు. అది తెలుసుకున్న స్థానిక సర్పంచ్ భానుప్రకాశ్ అక్కడికి చేరుకుని పండగ తరువాత పని పూర్తి చేస్తానని హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు.

స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-నంగునూరు



మండల కేంద్రమైన నంగునూరు ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ తెలిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. డీఈఓగా దేవర హర్షవర్ధన్, ఎంఈఓగా డి.వైష్ణవి, ప్రధానోపాధ్యాయులుగా పి.సుశాంత్‌గా వ్యవహరించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ బడె. సాంబయ్య, ఉపాధ్యాయులు ఎం.డి. తహాసిన్ సుల్తానా, శనిగరం కనకయ్య, కోల శ్రీనివాస్, పత్రి మల్లేశం ఎం. రామకృష్ణ జి.వెంకటేశం జి. పరమేశ్వరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉమా మహేశ్వర స్వామి పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల పరిధిలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గల శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఈ నెల 18 శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని 5 రోజుల పాటు ఉత్సవాలు జరగనున్నాయని అంగడికిష్టపూర్ సర్పంచ్ లక్ష్మిరాములుగౌడ్, ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్తా, పురోహితులు, ఆలయ ధర్మ కర్త గుండంభట్ల వెంకట నర్సింహ శర్మ, నిర్వాహకులు తెలిపారు. శనివారం గణపతి పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, ఋత్విక్ వరణం, మృత్సంగ గ్రహణం, నందివాహన సేవ, తీర్థప్రసాద వితరణ, ఆదివారం ఉదయం ప్రాతఃకాల పూజ, అభిషేకం, మూలమంత్ర హవనం, నందివాహన సేవ, హారతి, తీర్థప్రసాద వితరణ, సోమవారం ప్రాత:కాలపూజ, అభిషేకం, స్థాపిత దేవతాపూజ, హవనం, నందివాహనసేవ, ఉదయం 11.30 గంటలకు శ్రీ ఉమామహేశ్వరస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని వారు తెలిపారు.



అనంతరం బలిహరణం, ప్రదోషకాల పూజ, భేరిపూజ, గజవాహన సేవ, అగ్నిగుండ ప్రవేశం, బ్రహ్మ శ్రీ మల్లంపల్లి సుబ్రహ్మణ్యశర్మ (హైదరాబాదు) హరికథ కాలక్షేపం, వీరముష్టి వారితో ప్రభలు తీయుట, పుల్లూరి నాగరాజు తీగుల్ బృందం అగ్నిగుండా ప్రవేశం, మంగళవారం ప్రాతకాల పూజ, అభిషేకం, బలిహరణం, హవనం, శ్రీరామ సహిత సత్యనారాయణస్వామి వ్రతము, ప్రదోషకాల పూజ, రాత్రి రథోత్సవం, ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్థులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకోవాలని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని నిర్వహకులు తెలిపారు.

బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాటు పూర్తి



అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్

నేటి నుంచి జరిగే ఉమా మహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాం. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తాం.

కేసీఆర్ ప్రధాన మంత్రి కావాలి

- ఘనంగా కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు
- దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ
- అన్నదానాలు, రక్తదాన శిబిరాలు















బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ జాతీయ పార్టీ స్థాపించడంతో దేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తుందని రాబోయే రోజులలో భారతదేశానికి ప్రధానమంత్రి అవుతారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో భారీ కేక్ కట్ చేశారు. విద్యార్థులకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికలలో ఇచ్చిన హామీలే కాకుండా నూతన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ విస్తరించిన తర్వాత దేశం మొత్తం కేసీఆర్ వైపు చూస్తుందని కేసీఆర్ నాయకత్వం భారతదేశానికి అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశం మొత్తం అమలు చేసి అభివృద్ధికి బాటలో వేయడం కేసీఆర్ తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, గ్రామ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రైతుబంధు మండల అధ్యక్షులు మున్న, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, ఏఎంసీ డైరెక్టర్లు జగపతి రెడ్డి, మురళి గౌడ్, గ్రామ అధ్యక్షులు స్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, నాయకులు నర్సింహారెడ్డి, స్వామి, వెంకట్, నవీన్, ప్రవీణ్, అర్జున్, వెంకట్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు, కార్యకర్తలు హజరయ్యారు.

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు, విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు అదేవిధంగా దూల్మిట్ట మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మద్దూరు దూల్మిట్ట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్ సర్పంచులు జనార్దన్ రెడ్డి దుబ్బుడు దీపికా వేణుగోపాల్ రెడ్డి, తాళ్లపల్లి రాజమ్మ దోమ బాలమణి బాలకృష్ణ, బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, ఎంపీటీసీ నందన బోయిన నరసింహులు, మాజీ జెడ్పీటీసీ నాచగోని పద్మ వెంకట్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నా రోజు శ్రీనివాస్, కో ఆప్షన్ మెంబర్ ఎండి జిలాని, మాజీ ఎంపీటీసీ బూరుగు నర్సింలు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బోయిని రాంబాబు, బోయిని మనోహర్ వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు : సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా నంగునూరు మండలంలోని కేసీఆర్ సెంటిమెంట్ దేవాలయమైన కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి స్వీట్లు, పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్వీ మండల శాఖ అధ్యక్షులు గోవిందారం రవి, సర్పంచులు ఆరగొండ వెంకటేశం, బిక్షపతి నాయక్, ఎంపీటీసీలు నిమ్మ రవీందర్ రెడ్డి, శనిగరం బాబు, మార్కెట్ కమిటీ, సొసైటీ డైరెక్టర్లు, రైతు బంధు సమితి గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్ : సీఎం కేసీఆర్ 69వ జన్మదినం సందర్భంగా మండలంలోని గణేష్ పల్లిలో సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు ఆధ్వర్యంలో బాట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, ఎంపీటీసీ గోలి నరేందర్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య, నాచారం ఆలయ చైర్మెన్ హరిపంతులు, సర్పంచులు లక్ష్మీ రాములు గౌడ్, గాయత్రి బాలనర్సయ్య, ఉపసర్పంచులు మహేష్, ఆంజనేయులు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు నర్సింలు, పిట్ల మహేష్, నాయకులు రామరాజు, సంతోష్ యాదవ్, నర్సింలు, కుమ్మరి కనకయ్య, వెంకట్ రెడ్డి, స్వామి, తదితరులున్నారు. నర్సన్నపేట, గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లిలో వేడుకలు రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజును పురస్కరించుకొని నర్సన్నపేట ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డి,గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ గడ్డం ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగదీశ్ సింగ్, గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు జంపల్లి శ్రీనివాస్, నాయకులు రాంసింగ్, కనకయ్య యాదవ్, రాజిరెడ్డి, గ్రామ పంచాయతి కార్యదర్శి శ్వేత, అంగన్‌వాడీ టీచర్ నాగమణి తదితరులున్నారు.

ఎర్రవల్లిలో గ్రామ దేతలకు పూజలు

సీఎం దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో సీఎం జన్మదినం సందర్భంగా గ్రామ సర్పంచ్ మొండి భాగ్య బిక్షపతి ఆధ్వర్యంలో గ్రామ దేవతల ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాఠశాల అవరణలో కేసీఆర్ పేరుతో విద్యార్థులు నిలుచుండి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఏస్ వైస్ చైర్మెన్ కమ్మరి బాలరాజు, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాయకులు గీసు మల్లేశం, పరుశురాం, శ్రీనివాస్, గణేష్, నవీన్ తదితరులున్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, ఎంపీపీ లకావత్ మానస కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్వర్, మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అనిత, మార్క అనిల్ గౌడ్, భూక్య రమేష్ నాయక్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

సీఎం కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ అలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్క అనిల్ గౌడ్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పచ్చిమట్ల శ్రీకాంత్ గౌడ్, ఆలయ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, అర్చకులు పరమేశ్వర్ గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్ : జగదేవపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల ఎల్లమ్మ ఆలయంలో కేసీఆర్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. తదనంతరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా పలువురు యువకులు రక్తదానం చేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పలువురికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నుంచి టీఆర్ఎస్‌లోకి చేరికలు





నవతెలంగాణ-మిరుదొడ్డి/దౌల్తాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీజేపీ నుంచి టీఆర్ఎస్ లో పార్టీలో చేరుతున్నట్లు సర్పంచ్ లక్ష్మి యాదగిరి అన్నారు. శుక్రవారం దుబ్బాక నియోజకవర్గంలో బీజేపీకి ఎదురు దెబ్బ తాకింది. దౌల్తాబాద్, మిరుదొడ్డి మండలకు చెందిన ప్రజాప్రతినిధులు మంత్రి హరీష్ రావు సమక్షంలో బీజేపీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామానికి చెందిన సర్పంచ్ లక్ష్మీ యాదగిరి, దౌల్తాబాద్ మండలం ముత్యంపేట గ్రామ సర్పంచ్ బండి రాజు ఉపసర్పంచ్ స్వప్న శేఖర్‌లు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి హరీశ్ రావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంటేరు ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్, వైసిపి ఆల్లి శేఖర్ రెడ్డి, దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ తాజా మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా, సూరంపల్లి సర్పంచ్ అయ్యగారి నరసింహులు ఖాజీపూర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు నిరుపేదలకు వరం

నవ తెలంగాణ-సిద్దిపేట

కంటి వెలుగు పథకం నిరుపేదలకు వెలుగు అని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల అన్నారు. 33వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు, కమిషనర్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ తస్లీమా బేగం మొయిజ్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల కంటి సమస్యలను తొలగించడం కొరకు సీఎం కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని తీసుకొచ్చారన్నారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజలతో మాట్లాడుతూ పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లం, బందారం రాజు, మేర సత్తయ్య, సయీద్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ పేటలో కంటి వెలుగు

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నంగునూరు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్యలు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సేవలు దేశంలోనే ఆదర్శనీయంగా నిలుస్తున్నాయన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి గ్రామస్తులు అందరూ హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సొసైటీ చైర్మన్‌లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, కంటి వెలుగు కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల రాజేంద్ర, ఎంపీటీసీ సుమలత చందు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగు రాజు గౌడ్, పరమాండ్ల మల్లేశం, ఇజారుద్దీన్, మధు, బాలరాజు, ఎల్లయ్య, బండోజు భాస్కర్, గంగారం పాల్గొన్నారు.

కోళ్ల పెంపకంతో అధిక ఆర్థిక లాభం పొందవచ్చు

నవతెలంగాణ-జగదేవపూర్

ప్రభుత్వం రాయితీపై అందించే పెరటి కోళ్ల పెంపకంతో రైతులు ఆర్థికంగా లబ్ది పొందవచ్చని ఎంపీపీ బాలేశంగౌడ్ అన్నారు. జగదేవపూర్ మండల కేంద్రంలో శుక్రవారం పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ, స్థానిక సర్పంచ్ లక్ష్మి, పశువైద్యురాలు శ్వేత కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఐఎల్ఎస్ పీ (ఇన్సెంటివ్ లైవ్ స్టాక్ ప్రోగ్రాం)లో భాగంగా 75 శాతం రాయితీపై అందించే పెరటి కోళ్ల కోసం మండల వ్యాప్తంగా రెండు విడతలుగా 171 దరఖాస్తులు వచ్చాయన్నారు. మొదటి విడతగా శుక్రవారం 136 మందికి 3400 కోళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మార్కెట్లో పెరటి కోళ్ల మాంసానికి మంచి డిమాండ్ ఉన్నందున రైతులు ప్రత్యేక శ్రద్ధతో కోళ్లను పెంచుకోవాలని సూచించారు. జిల్లాలోనే అత్యధికంగా జగదేవ్పూర్ మండలం నుంచి ఎక్కువ దరఖాస్తులు తీసుకోవడానికి కృషి చేసిన పశు వైద్య సిబ్బందిని ఎంపీపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, ఉప సర్పంచులు మల్లేష్, బాలకిషన్, రమేష్, టీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, విఏ శ్రీనివాస్, స్వామి, ఓఎస్ హరిప్రసాద్ మండల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మద్దూరు : మండలంలోని నర్సాయపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముస్త్యాల బాలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సాయపల్లి గ్రామానికి బాలయ్య సర్పంచిగా ఉన్నప్పుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఆయన కొనియాడారు. బాలయ్య మృతి చెందడం ఆయన కుటుంబానికి తీరని లోటని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ శనివారం సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఎల్లయ్య, నాయకులు తౌటి యాదగిరి , పోతుగంటి సిద్ధిరాములు, తలారి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన బర్ల కాడి నర్సయ్యకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ రూ.16500 ల చెక్కును భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డమీది స్వామి, అప్పాయిపల్లి ఉప సర్పంచ్ కేశబోయిన ప్రభాకర్‌లు అందజేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అనారోగ్య సమస్యతో బాధపడుతూ కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేదలను సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు ద్వారా గ్రామ స్థాయి నాయకులు కూడ దరఖాస్తు చేసుకోవచ్చని, క్యాంప్ ఆఫీస్ ద్వారా దరఖాస్తు చేస్తామని తెలిపారు.

ఖమ్మం జిల్లాలో పర్యటించిన మర్కుక్ మండల రైతులు

నవతెలంగాణ-మర్కుక్

రైతులు సంప్రదాయ పంటల కన్నా ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసుకుంటే అధిక ఆదాయం పొందవచ్చునని రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆయిల్ ఫామ్ తోటల సాగుకు ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే శుక్రవారం ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట, దమ్మపేట మండలాలలో అక్కడి రైతులు సాగు చేసిన ఆయిల్ ఫామ్ పంట తోటలను వ్యవసాయ శాఖ ఆయిల్ ఫేడ్ అధికారుల ఆధ్వర్యంలో మర్కుక్ మండల ఆయా గ్రామాల రైతులు క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటల సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులు రైతులు తోట ఆయిల్ ఫామ్ పంట సాగు వివరాలు మర్కుక్ మండల రైతు బృందానికి వివరించారు. అనంతరం అశ్వరావుపేటలోని ఆయిల్ ఫామ్ తోటలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గణేష్ పల్లి సర్పంచ్ మంజుల శ్రీరాములు, ఇప్పల గూడెం సర్పంచ్ ప్రసన్న సుధాకర్ రెడ్డి, ఎర్రవల్లి ఎంపీటీసీ ధనలక్ష్మి కృష్ణ, చేబర్తి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య, రైతులు వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, వ్యవసాయ అధికారులు రజనీకాంత్, విష్ణు, అశ్విని, విజయ్, ఆయా గ్రామాల రైతులు తదితరులున్నారు.

ఎంపీ ఆదేశాలతో తుక్కాపూర్ చెరువులోకి నీటి విడుదల

నవతెలంగాణ-తొగుట

ఎంపీ ఆదేశాల మేరకు తుక్కాపూర్ అక్కపల్లి చెరువులోకి నీళ్ల విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తుక్కాపూర్ అక్కపల్లి చెరువులో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని మెదక్ పార్లమెంటు సభ్యుడు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి రైతులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ ఈఈ సాయిబాబాను నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. వెంటనే చెరువులోకి నీటిని విడుదల చేశారు. రైతులు ఎంపీకి ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు చెరుకు లక్ష్మారెడ్డి, ఉక్లేంగాల సాయి కుమార్, బోయిని బాల్ రాజు, బర్రెంకల స్వామి, బర్రెంకల యాదయ్య, చిక్కుడు శ్రీనివాస్, గోపని రమేష్, గొడుగు శ్రీను, దులం నవీన్, లింగాల స్వామి, లింగాల శీను, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌లోకి 'షాడో'

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా పోలీస్ డాగ్ స్క్వాడ్‌లో మరో నూతన జాగిలం 'షాడో'ను కేటాయించినట్టు జిల్లా ఎస్పీ రమణ కుమార్ తెలిపారు. ఐఐటిపి, ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్సీ అథారిటీలో జరిగిన జాగిలాల పాసింగ్ అవుట్ పరేడ్ అనంతరం జిల్లాకు జాగిలం 'షాడో'ను కేటాయించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ షాడో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను నివృత్తి చేయడంలో నైపుణ్యత కలిగి ఉందన్నారు. జిల్లాకు మొదటిసారిగా మాదక ద్రవ్యాలను నివృత్తి చేయగల జాగిలం కేటాయించడం జరిగిందన్నారు. ఈ షాడోను ఉపయోగించుకొని గంజాయి అక్రమ రవాణా, నిలవాలను నివారించడం జరుగుతుందన్నారు.

పనిచేసి ఏడాది దాటినా కూలీ చెల్లించారా?

నవతెలంగాణ-గజ్వేల్

పనిచేసి ఏడాది దాటినా.. ఉపాధి హామీ కూలి డబ్బులు ఇప్పటికీ ఇవ్వడం లేదని డీబీఎఫ్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో పత్తి ఏరుతున్న కూలీలను కలిసి ఉపాధి హమి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కూలీలు భూమవ్వ, అంజమ్మ, వజ్రమ్మ తదితరులు మాట్లాడుతూ.. గత సంవత్సరం మర్రికుంటలో కోపులు, బయ్యారం చౌరస్తా, వాగు దారిలో మొక్కలు నాటడం, రైతుల భూములలో లెవలింగ్ పనులు చేశామన్నారు. అయితే ఇప్పటికీ కూలీ డబ్బులు చెల్లించలేదన్నారు. పని కూడా చూపించడం లేదన్నారు. ఈ విషయం పై సర్పంచ్ దాసరి మహేందర్, ఎపిఒ సురేందర్‌ల దృష్టికి తీసుకెళ్ళగా వేతనాలను చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ చెపట్టిన కంటి వెలుగును ఎస్సీ,ఎస్టీ,బిసి పెదలు సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం పిడిచెడ్ రైతు వేదికలో, మిరుదొడ్డి గ్రామ పంచాయతీలో జరుగుతున్న కంటి వెలుగు పరీక్షలను పరీశిలించారు. పిడిచెడ్‌లో కంటి పరిక్షలు చెయింకున్న అనంతరం శంకర్ మాట్లాడారు. ప్రైవేటు దవఖానాలు కంటి చికిత్సకు వందలాది రూపాయలను వసులు చేస్తున్నందున.. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 21న టెన్త్ మోడల్ టెస్ట్

నవతెలంగాణ-దుబ్బాక

పదో తరగతి విద్యార్థులకు పరీక్షా భయాన్ని పోగొట్టేందుకు గాను భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో ఈనెల 21న మండల, జిల్లా స్థాయిల్లో మోడల్ టెస్ట్ ను నిర్వహించడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన అరవింద్ చెప్పారు.శుక్రవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. పదో తరగతి విద్యార్థుల్లో పరీక్ష భయాందోళనలు పారదోలేందుకే ఈ టెస్ట్ ను నిర్వహిస్తున్నామన్నారు. నూతన సిలబస్ లతో కూడిన తెలుగు,ఇంగ్లీష్ మీడియాల్లో మల్టిపుల్ రూపంలో వంద మార్కులతో ఈ ప్రశ్నాపత్రం రూపొందించామన్నారు. జిల్లా స్థాయి టెస్టుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పదిమంది ఉత్తమ విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్నది కేవలం ఎస్ఎఫ్ఐ మాత్రమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ సదావకాశాన్ని పదో తరగతి చదువుతున్న ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాధిక్, టిఆర్ఎస్ఎంఏ అధ్యక్షుడు కే.రవీందర్, రమేష్ పలువురు ఉన్నారు.

కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

నవతెలంగాణ-కొండపాక

విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య అన్నారు మంగళవారం రోజున మండల పరిధిలోని బంగారం గ్రామంలో సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని గతంలో పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్తులో బాగుపడతారని పట్టుదలతో చదివి గ్రామానికి మరియు మండలానికి గుర్తింపు తేవాలన్నారు. రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ది విటల్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామాధ్యక్షులుకొలుపుల గంగాధర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ చిరంజీవి, పిఎసిఎస్ డైరెక్టర్ నలమాస్ వెంకటేశం, మాజీ సర్పంచ్ నీలా నర్సింలుచ ఉపాధ్యాయులు నిమ్మ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే.. తల్లిదండ్రులు శిక్షార్హులు

నవతెలంగాణ-సంగారెడ్డి

మైనర్లు వాహనాలు నడిపితే.. వారి తల్లిదండ్రులే శిక్షార్హులు అవుతారని జిల్లా ఎస్పీ రమణ కుమార్ అన్నారు. సంగారెడ్డి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశాన్ని శుక్రవారం ఎస్పీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో (అండర్ ఇన్వెస్టిగేషన్) ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి తెలుసుకొన్నారు. గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి అనే విషయాలను ఎస్పీ తన అనుభపూర్వక సలహాలు మరియు సూచనలు చేశారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేస్తూ, కేసుల చెదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల కేసులలో నేర విచారణ చేసేటప్పుడు ఆ నేరం ఏ విధంగా జరిగింది, అందుకు గల ప్రధాన కారణాలను తెలుసుకొని అసలు నేరస్తులపై కేసు నమోదు చేయాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. బైక్ రైడర్స్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు, చిన్న నిర్లక్ష్యం నిండు ప్రాణానికి కారణం అవుతుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవదని, అలాంటి పక్షంలో తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారన్నారు.



నేర నియంత్రణలో సిసి కెమెరాల ఉపయోగాల గురించి ప్రజలకు వివరిస్తూ, స్వచ్ఛంధంగా వారి గ్రామాలలో మరియు ప్రధాన కూడళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు వలన నేరాలను నిరోధించదాంతో పాటు, నిజమైన నేరస్తులు చట్టం నుండి తప్పించుకోకుండా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. నేరాల నియంత్రణతో పాటు దర్యాప్తు చేదనకు దోహదపడే సి.సి. కెమెరాల ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ కుల సంఘాల వారు ముందుకు రావాలని ప్రజలకు మెరుగైన సేవలు గురించి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లలో, పార్కింగ్ ప్రాంతాలలో, పెట్రోల్ పంపులలో, ధాబా లలో సి.సి. కెమెరాల ఏర్పాటు చేసుకునెలా సంభందిత యజమానులకు తెలియజేయాలని ఎస్.హెచ్.ఒలకు సూచనలు చేశారు. ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్‌లో అదనపు ఎస్పీ టి.ఉషావిశ్వనాథ్, సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రారెడ్డి, పటాన్చెరు డిఎస్పి భీమ్‌రెడ్డి, జహీరాబాద్ డిఎస్పి రఘు, జిల్లా సిఐలు మరియు ఎస్ఐలు, యస్‌బి, డీసీఆర్‌బి ఇన్స్పెక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

గీతంలో ముగిసిన ప్రమాణ జోష్



నవతెలంగాణ - పటాన్‌చెరు

'ఎటు చూసినా పండుగ వాతావరణం. వైజ్ఞానిక ప్రదర్శనలు. శాస్త్రీయ పోటీలు. ఉప్పొంగే ఉత్సాహం, 'హిప్ హిప్ హుర్రే' నినాదాలు. కేరింతలు. విశాల క్రీడా మైదానంలో అందంగా తీర్చిదిద్దిన వేదిక కాంతులు వెదజల్లే విద్యుత్ దీపాలు. డిజిటల్ స్క్రీన్లు. హోరెత్తించే సౌండ్ సిస్టమ్స్. అందంగా అలంకరించిన పలురకాల స్టాళ్ళు. ఇదీ గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలోని దృశ్యాలు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 'ప్రమాణ-2023' పేరిట మూడు రోజులపాటు నిర్వహించిన 'టెక్నో-మేనజ్మెంట్-కల్చరల్ ఫెస్ట్' శుక్రవారంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా ముగిసింది. ఇది విద్యార్థులలో జోష్ పెంచడంతో పాటు అనేక మధుర స్మృతులను నింపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ డీఐజీ, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఈటీఈ) అధ్యక్షుడు ప్రొఫెసర్ ని. గుణశేఖర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలనతో ఆరంభమైన మూడ్రోజుల సాంకేతిక యాజమాన్య, సాంస్కృతికోత్సవాలు భారతీయ నేపథ్య గాయకులు శ్రీరామచంద్ర, హారిక నారాయణలు తెలుగు- హిందీ పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. విద్యార్థులలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి 'ప్రమాణ' ఓ వేదికగా తోడ్పడింది. తొలిరోజు, సాంకేతిక కార్యశాలలు, ట్రెజర్ హంట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, టోక్యో టౌన్ అనిమే మీట్ అప్, కార్నివాల్, సంగీత-నృత్య ప్రదర్శనలు జరిగాయి. రెండో రోజు ఆర్యన్ శర్మ డాన్స్ వర్క్ షాప్‌తో పాటు ఆర్ట్ ఎటాక్, ఐడియాథాన్, హ్యాకథాన్, యూత్ పార్లమెంట్, ఒకరోజు వ్యవస్థాపకుడు కార్యక్రమాలు విద్యార్థుల మేథకు పదును పెట్టగా, షార్ట్ ఫిల్మ్ వారిలోని దర్శకత్వ ప్రతిభను వెలికితీసింది. 'బ్యాండ్ నెట్ బ్యాండ్ ఎల్జియమ్', 'సెలెస్టా- రన్వే కాంటెస్ట్' కుర్రకారు ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. చివరి రోజు మీట్ అండ్ గ్రీట్, జాయ్ అండ్ బ్యాండ్ తో పాటు ప్రముఖ డీజే లాస్ట్ స్టోరీస్, ప్రపంచ ప్రసిద్ధ డీజే తెరి మికొ ఎలక్ట్రానిక్ డాన్స్ మ్యూజిక్ నెట్ ఆద్యంతం అలరించాయి.విద్యార్థుల కోలాహలం మిన్నంటి, డ్యాన్సులు, కేరింతలతో ప్రాంగణమంతా మార్మోగిపోయింది. ఇతర కళాశాలల విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొనడంతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ ఎస్ రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ పర్యవేక్షణలో, ఫెస్ట్ చెర్మన్ డాక్టర్ పి.త్రినాథరావు, క్రమశిక్షణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలి

నవతెలంగాణ-మిరుదొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం హామీ ప్రకారం సంక్షేమ హస్టల్ విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చారీలను వెంటనే పెంచాలని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డిలోని ఎస్సీ, బిసి సంక్షేమ హస్టళ్ళను సందర్శించరు. అనంతరం విద్యార్థులు, వార్డెన్, ఉద్యోగులతో హస్టల్ సమస్యలపై చర్చించి డైనింగ్ హాల్ వంటగదులు, బాత్ రూమ్, బెడ్ రూమ్‌లను పరీశిలించారు. విద్యార్థులను మంచిగా చదువుకొవాలని పిల్లలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకులాలు వచ్చిన తర్వాత సంక్షేమ హస్టల్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం, వివక్ష పాటిస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను గత 8 ఏళ్ళలో పెంచలేదన్నారు. బాలికలకు ఇస్తున్న 75 రూపాయల, బాలురకు ఇస్తున్న 60 రూపాయాలకు సబ్బులు, షాంపొలు, కొబ్బరి నూనె,కటింగ్ తదితర అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. అవి కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం దారుణమన్నారు.బాలికలకు రెండు వందలు, బాలురకు 150 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రతి రోజు అందజేసే అరటి పండు,గుడ్లను రెండు రోజులకు పరిమితం చేయడం తగదన్నారు.ఎస్సీ హాస్టల్‌కు మిషన్ భగీరథ మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని, బాత్ రూమ్ లను ఆధునికరించాలని డిమాండ్ చేశారు. డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

ప్రజాహిత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో ప్రజాహిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి శుక్రవారం సఫాయి కార్మికులకు పండ్లను అందజేశారు. అదే విధంగా సఫాయి కార్మికుడు అలువాల శ్రీనివాస్ గ్రామపంచాయతీ విధులు చేస్తుండగా కరెంట్ షాక్‌కు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. దాంతో మృతుని కుటుంబానికి మోహన్‌రెడ్డి ఆర్థిక సాయం చేశారు. రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, స్థానిక సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, ఉప సర్పంచ్ కుమారుడు నాగరాజు, వార్డు సభ్యులు మా శెట్టి నరేష్ గుప్తా ,పబ్బ అశోక్, బిఆర్ఎస్ మండల యువజన నాయకులు నర్రా రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఉమ్మడి నరసింహారెడ్డి, సయ్యద్ కలిలోదిన్ మాజీ సర్పంచి కమ్మరి శ్రీనివాస్ చారి, గొడుగుపల్లి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-దౌల్తాబాద్

కస్తూర్బా బాలికల పాఠశాలలో శుక్రవారం స్థానిక వ్యవసాయ కమిటీ చైర్‌పర్సన్ ఇప్ప లక్ష్మి పోచయ్య ఆధ్వ ర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ వంద సంవత్సరాలు అష్ట ఆరోగ్యాలతో జీవించాలన్నారు. రాష్ట్రాన్నే కాకుండా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, కలియులోదిన్ నాగరాజు, రాజు, రామ గౌని నాగరాజు గౌడ్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 69వ జన్మదిన సందర్భంగా గుమ్మడిదల్ల మండల కేంద్రంలో జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకగణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహుమ్మద్ హుస్సేన్ మరియు అన్ని గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు జడ్పిటిసి చిన్న పాపాని కుమార్ గౌడ్, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల గ్రామ ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్రెడ్డి,సర్పంచ్ స నరసింహారెడ్డి, రాజశేఖర్ సీనియర్ నాయకులు స్వామి, వేణు కొండల్ రెడ్డి, బాలకిషన్, నర్సింగ్, నరేందర్ రెడ్డి, మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, మంగయ్య, సంజీవరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు దాసరి ఆంజనేయులు, సురభి వినోద్, చక్రపాణి, మహేష్, రమేష్, అప్ప బాలు, రవికాంత్ రెడ్డి, గోపాల్ శ్రీనివాస్ మురళి రామ్ రెడ్డి బిక్షపతి రెడ్డి నవీన్ రెడ్డి గోపాల్ రెడ్డి, హరికృష్ణ ప్రదీప్ రెడ్డి శేఖర్ శ్రీను శేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి రాము, ఇసాక్, ఆయుబ్రై,అస్లం, కాంతారావు, రాజు, ప్రభాకర్, శ్రీకాంత్ చారి, చందు ,వెంకయ్య, అశోక్, కిరణ్, ప్రకాష్, కావలి రాజు, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు, పలువురు పాల్గొన్నారు.

కుర్తివాడ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతుల బోధన చేశారు. ఈ స్వయం పాలనా దినోత్సవంలో కలెక్టర్‌గా సాక్షిత, జేసిలుగా శ్రీలత, సాహితీ, డీఈవోగా నవీన్ రాజ్, ఎంఈవో గా మణి చరణ్ గౌడ్, ప్రధానోపాధ్యాయులుగా తేజస్విని, ఉపాధ్యాయులుగా లాజర్, మణికంఠ, పరమేశ్వర్, ఫణి కుమార్, మీనాక్షి, సబిత, అనిత, హరిప్రియ, వనజ, వైష్ణవి తదితరులు వ్యవహారించారు. ఉత్తమ బోధన చేసినవారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజాగౌడ్, పాఠశాల ఛైర్మన్ పట్లోల చంద్ర శేఖర్, వైస్ ఛైర్మన్ మంజుల సంగమేశ్వర్, ఉపాధ్యాయులు శివలింగం, శ్యామ్, లోక్యా, శివకుమార్, నాగభూషణం, నరేందర్ వెంకటేశం, మనోహర్, హన్నన్, భూలిబాయి, స్వప్న, పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-పెద్దశంకరపేట



తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని పెద్ద శంకరంపేట మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్.. పేట మండల పరిశీలకులు పత్రి రామకృష్ణులు అన్నారు. శుక్రవారం పేట మండల పరిధిలోని రామోజీ పల్లి గ్రామంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తూ పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆయన పూర్తిగా విఫలమయ్యారని. బిజెపి కార్యకర్తలు నాయకులు గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు మంగలి కృష్ణ.. మండల శ్రావణ్ కుమార్. రాజమళ్ళ సాయిలు.కృష్ణ . విశ్వనాథం సురేష్. తదితరులు పాల్గొన్నారు,

మిగిలిన పని దినాలలో ఉపాధి హామీ పనులు



నవతెలంగాణ-నిజాంపేట్

నిజాంపేట మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో గ్రామ కార్యదర్శి గ్రామ సర్పంచ్ బాల నరసవ్వ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 రోజుల పని దినాలలో మిగిలిపోయిన రోజులు ఉండడం వలన 3 గ్రూపులకు ఉపాధి హామీ పనులు ప్రారంభించారు. దీంతో కూలీలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ అమర్, రాజు గ్రామస్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపాధి కోసం యూనిట్లు

నవతెలంగాణ-మెదక్ రూరల్

దివ్యాంగుల ఉపాధి పునరావాస పథకం క్రింద ఈ ఆర్థిక సంవత్సరంలో 31 యూనిట్లకు ఆర్థిక సహాయం అందించనున్నామని జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీ శుక్రవారం తెలిపారు. 40 శాతం పైగా దివ్యంగత్వం ఉన్న 21- 55 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులని, కాగా కుటుంబ వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాలలో లక్షన్నర పట్టణ ప్రాంతాలలో 2 లక్షల లోపు ఉండాలన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా పరిగణిస్తారని, అయితే గత 5 సంవత్సరాలలో ఈ పథకం క్రింద లబ్ది పొంది ఉండరాదాని ఆమె స్పష్టం చేశారు. బ్యాంకు లింకేజి లేకుండా 50 వేల ఆర్థిక సహాయంతో 28 యూనిట్లు, బ్యాంక్ లింకేజితో 3 యూనిట్లు మంజూరు చేయనున్నామని అన్నారు. అర్హత కలిగి స్వయం ఉపాధి ద్వారా యూనిట్లు నెలకొల్పుకొనుటకు ఆసక్తి గల దివ్యంగులు ఈ నెల 28 లోగా వెబ్ సైట్ నందు ఆన్ లైన్ లో దరఖాస్తును సమర్పించవలసినదిగా ఆమె సూచించారు. నమోదు చేసుకున్న దరఖాస్తుతో పాటు సదరం ధ్రువపత్రం, ఆధార్ కార్డు, తాజా ఆదాయ ధ్రువపత్రం, నివాస ధ్రువీకరణ, వయస్సు నిర్ధారణ పత్రం, కుల ధ్రువీకరణ, విద్యార్హతలు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలను జతపరచి సంబంధిత మండల పరిషద్ అధికారి లేదా మున్సిపల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించవలసినదిగా బ్రహ్మాజీ సూచించారు. గతంలో దరఖాస్తు చేసుకొని మంజూరు కాని వారు తిరిగి ఆన్ లైన్ ద్వారా ఫ్రెష్ గా దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు.

కామారెడ్డి పట్టణ కేంద్రంగా నమోదైన కుట్ర కేసును ఎత్తివేయాలి

ప్రజా సంఘాల డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేట



దశాబ్దాలుగా బీడీ కార్మిక ఉద్యమంలో పనిచేస్తున్న శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సామ అనసూయ, తోట వెంకటలక్ష్మిలను ఫిబ్రవరి 13 కామారెడ్డి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పలు ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ప్రెస్ క్లబ్ లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీడీ కార్మికుల పక్షాన ఎన్నో ఉద్యమాల్లో ప్రత్యేకంగా పాల్గొన్నారని, బీడీ యాజమాన్యం చేస్తున్న కార్మిక దోపిడీని ఎండగట్టారని, ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం 31రోజుల నిరవధిక సమ్మె చేశారని, జీఓ. నం.41 అమలు కోసం ఉద్యమించారని, కాప్ట చట్టం రద్దు కోసం కామారెడ్డిలో ఐదు వేల మందితో ధర్నా నిర్వహించారని తెలిపారు. విప్లవోద్యమం నుంచి లొంగిపోయిన సాగర్, బీడీ యాజమాని చాట్ల నర్సింలు కుమ్మక్కై శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులపైన అక్రమ కుట్ర కేసును పోలీసుల ద్వారా బనాయించారని భావిస్తున్నామన్నారు. ఈ కుట్ర కేసుల్లో గత 7 నెలల నుంచి జైల్లో ఉన్న రాజన్నను, విద్యార్థిగా ఉంటూ, ప్రజా ఉద్యమాల్లో ఉన్న సంతోష్‌ను, ప్రజా పాటగా ప్రజా సమస్యలపై గొంతు విప్పుతున్న విమలక్కను, సంబంధం లేని అమర్‌ను తదితరులందరిని సీపీఐ (ఎం-ఎల్) జనశక్తి నాయకులంటూ కామారెడ్డి పోలీసులు పెట్టిన అక్రమ కుట్ర కేసుల్లో ఇరికించడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అరెస్టు చేసిన శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులైన కామ్రేడ్స్ సామ అనసూయ, తోట వెంకటలక్ష్మిలను వెంటనే విడుదల చేసి, విమలక్క, సంతోష్‌లతో పాటు మిగితా వాళ్ల మీద పెట్టిన అక్రమ కుట్ర కేసులను బేషరతుగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. బీడీ యాజమాన్య సంఘాలను బురిడీ కొట్టించిన చాట్ల నర్సింహులు ఆడుతున్న నాటకం బీడీ పరిశ్రమ ఉనికికే ప్రమాదంగా మారనుందన్నారు. దీనిని అసరా చేసుకుని పోలీసులు ప్రజా సంఘాల నాయకులపై జనశక్తి పార్టీ ముద్ర వేసి అణిచివేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా బాధ్యుడు సత్తయ్య, శోషిత జన సభ జిల్లా నాయకులు మహేందర్, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాగుల భూపతి, రైతు కూలీ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మణ్, దళితులపై దాడుల వ్యతిరేక పోరాట సమితి బాధ్యుడు ఖమ్మంపల్లి యాదగిరి, పీడీఎస్‌యూ (విజృంభణ) జిల్లా బాధ్యుడు మహేష్, జిల్లా నాయకులు విద్యానాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సిద్దిపేట అంటే ఇదేనా

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

నవతెలంగాణ-సిద్దిపేట



ప్లాస్టిక్ రహిత సిద్దిపేటగా మారేందుకు, సిద్దిపేట పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు ఫ్లెక్సీలను బ్యాన్ చేస్తున్నట్టు ప్రకటించిన మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను తొలగించడంలో విఫలమయ్యారని, ప్లాస్టిక్ రహిత సిద్ధిపేట అంటే ఇదేనా అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. పట్టణంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సిద్దిపేట మొత్తంగా ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయని, ప్రజలు అధికారులు తీరుని చూసి నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పాత బస్టాండ్ వద్ద 10 అడుగుల ఎత్తులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో ఎదురుగా వస్తున్న వాహనం కనబడడం లేదని, దానివల్ల ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతిపక్షానికి చెందిన నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుంటే ఒక్కరోజులో తీసేస్తున్న అధికారులు 7 రోజులైనా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారి ఫ్లెక్సీలను ఎందుకు తీయడం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారుల తీరు చూస్తుంటే టీఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా మారి కార్యకర్తలులాగా వ్యవహరిస్తున్నారన్నారు. పట్టణాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయొద్దని ఒకవేళ ఏర్పాటు చేస్తే వారికి భారీ ఫైన్ విధించాలని స్వయంగా మున్సిపల్ మంత్రి కేటీఆర్ చెప్తున్నారన్నారు. స్థానిక మంత్రి హరీశ్ రావు మెప్పు పొందేందుకే అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి దీనిపై ఎందుకు స్పందించడం లేదని, ఇప్పటికైనా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను తీసివేసి, వారికి భారీ జరిమానా విధించాలని డిమాండ్ చేశారు. ఇక నుంచి పట్టణంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా మునిసిపల్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మజార్ మాలిక్ , సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరీ మధు, యువజన నాయకులు గయాజుద్దీన్, నదీమ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ కృషి చేయాలి

గిరిజన సంఘం జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గిరిజనుల సమస్యల పరిష్కారానికి నూతనంగా ఏర్పడిన జిల్లా కమిటీ కృషి చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో గిరిజన సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఇస్లావత్ రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా బానోత్ వెంకటేష్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా సురేష్ నాయక్, శ్రీనివాస్ నాయక్ , జిల్లా సహాయ కార్యదర్శులుగా బోడ శ్రీనివాస్ నాయక్, లావుడియా అనిల్, జిల్లా కమిటీ సభ్యులుగా భాస్కర్, రాజ్ కుమార్, నరేష్, సంతోష్, తిరుపతి, శ్రీనివాస్, రాజు నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు బీమా సాహెబ్ తెలిపారు. గిరిజనుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న తీరును ఎండ గట్టేందుకు ముందుండాలని కోరారు.

క్రమశిక్షణతో చదవాలి



నవతెలంగాణ-నంగునూరు

క్రమశిక్షణతో చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశీరెడ్డి అన్నారు. శుక్రవారం నంగునూరు ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థి దశలో, పాఠశాలలో ఉపాధ్యాయులకు బోధించిన ప్రతి అంశాన్ని మనసులో పెట్టుకొని ఆచరించినట్లయితే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండవచ్చన్నారు. 10వ తరగతి విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి,రవీంద్రారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్, ఉపాద్యాయులు తిరుపతి, నాగలక్ష్మి, శనిగరం కనకయ్య, కన్యాలాల్, రవి, వంశీ, అనిత, అంబికా, తదితరులు పాల్గొన్నారు.

నంద గోకుల్‌లో స్వయంపాలన దినోత్సవం



నవతెలంగాణ-నిజాంపేట్

మండల పరిధిలోని నంద గోకుల్ గ్రామంలో గల ప్రాథమిక కొన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సంద్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు దీప మాట్లాడుతూ పిల్లలుపై స్థాయికి వెళ్లి మంచి మంచి ఉద్యోగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఒక్క రోజు ఉపాధ్యాయ వృత్తిలో పిల్లలు ఎంతగానో అలరించారని ఆమె అన్నారు. అలాగే పాఠశాలలో పిల్లలు డీఈవోగా, యూ.రేవంత్, ఎంఈఓ యూ సాకేత్ , హెచ్‌ఎం అనుష్కలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ దీప, గ్రామ సర్పంచ్ బాల్ నర్సవ్వ , ఉపాధ్యాయులు ,వెంకటేష్, దేవరాజ్ లు పాల్గొన్నారు.

పార్టీ సభ్యత్వ బీమా కార్యకర్తలకు అండ

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ భీమా కార్యకర్తలకు అండగా నిలుస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ క్యాంపు కార్యాలయంలో పార్టీ సభ్యత్వభీమా చెక్కును అందజేశారు. మండల పరిధిలోని మఖ్త లక్ష్మాపురం గ్రామానికి చెందిన రామయ్యగారి సతీష్ మరణించినందున అతని తల్లి పాపమ్మకు మంజూరైన రూ.2 లక్షల సభ్యత్వ భీమా చెక్కును ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్ కవితా రమేష్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అశోక్, నాయకులు యాదయ్య, పిట్ల రమేష్, పల్లె రవి, తదితరులున్నారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా
నవతెలంగాణ-మెదక్ రూరల్



మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మూడు రోజుల పాటు ఏడుపాయల జాతర అత్యంత వైభవోపేతంగా నిర్వహించుటకు వివిధ శాఖల సమన్వయంతో ముమ్మరంగా ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహించే ఈ జాతరకు రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి శనివారం ఉదయ 9 గంటలకు ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. జాతరకు చుట్టు ప్రక్కల జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి సుమారు 10 లక్షలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేశామని, అందుకనుగుణంగా తగు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు.

25న జర్నలిస్టులకు కంటి వెలుగు శిబిరం ఏర్పాటు

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్
నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలో జర్నలిస్టుల కోసం ఈ నెల 25వ తేదిన ప్రత్యేకంగా కంటి వెలుగు క్యాంపు ను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ తెలిపారు. ఫిబ్రవరి 25న సంగారెడ్డి లోని సెంట్ ఆంటోనీ డిగ్రీ కళాశాలలో ఉదయం 9:00 గంటల నుంచి 3:00 గంటల వరకు జర్నలిస్టుల కోసం ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు ఈ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కంటి వెలుగు శిబిరానికి తమ ఐడి కార్డ్, ఆధార్ కార్డుతో వెళ్లి కంటి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ సదవకాశాన్ని సంగారెడ్డి నియోజకవర్గ పాత్రికేయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దుబ్బ రాజేశ్వర స్వామి జాతరకు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఆహ్వానం



నవతెలంగాణ-తొగుట

దుబ్బ రాజేశ్వర జాతరకు రావాలని ఎంపీకి ఏఎం సి చైర్మన్ దోమల కొమురయ్య, వైస్ ఎంపీపీ బాసి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి లు ఆహ్వాన పత్రిక అందించారు. శుక్రవారం మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని మండలంలోని కాన్గల్ గ్రామంలో దుబ్బ రాజేశ్వర జాతరకు రావాలని మెదక్ ఎంపీ,జిల్లా పార్టీ అధ్య క్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందిం చారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పండుగ మరుసటి రోజు కాన్గల్ గ్రామములో ఉన్న దుబ్బ రాజేశ్వర స్వామి దేవాలయంలో బండ్ల ఊరేగింపు, జాతర, అన్నదానం కార్యక్రమం నిర్వహణ ఉంటుం దన్నారు.కార్యక్రమంలో పాల్గొనాలని ఎంపీని వారు కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లయ్య, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

రాయ రావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన వార్షికోత్స కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల నిర్మాణానికి భూదాత డాక్టర్ వెంకటేశ్వర్లు హాజరయ్యారు ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి జెడ్పిటిసి రమేష్ గౌడ్ హాజరై మాట్లాడారు ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు బలోపేతం చేయడానికి కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎంపిటిసి బాబు ప్రజాప్రతినిధులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

మర్కుక్ పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రావిష్కరణ

- ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ అందజేత
- బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి సేవలుఅభినందనీయం
- పాఠశాల అభివృద్ధి రూ.5 లక్షలు మంజూరు చేస్తా
- ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవరెడ్డి





నవతెలంగాణ-మర్కుక్

విద్యార్థులు స్వామి వివేకానంద స్ఫూర్తితో ,బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరాలని ,ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవ రెడ్డి అన్నారు .శుక్రవారం సిఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన ప్రభుత్వ పాఠశాల ఆవరణలో దాత బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి సహకారంతో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించి, ప్రాథమిక పాఠశాల 200 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్స్ ను గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మదాసు శ్రీనివాస్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ ద బాల్ రెడ్డి లతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవకుడు బీఆర్ఎస్ మర్కుక్ మండలాద్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి మండలానికి దొరకడం ప్రజల అదృష్టమన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని,ప్రయోజకులు లావాలన్నారు.పాఠశాల అబివృదికి ,డిజిటల్ క్లాసుల గదుల కోసం తమ నిధుల నుండి రూ.5లక్షలు మంజూరు చేసగతానని హామినిచ్చారు.అదనపు తరగతి గదులు కోసం మంత్రి హరిశ్ రావు దృష్టి తీసుకెళ్తానన్నాడు. ఎంపిటీసి సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి విద్యార్థిని స్పందన పుట్టినరోజు సందర్భంగా రూ.10 వేలను అందజేశారు.పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. అనంతరం అటో యూనియన్ జెండను ఆవిష్కరించి,అటో యూనియన్ నాయకులకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, ఎంపిటీసి సాయిరెడ్డి చైతన్య శంకర్ రెడ్డి, నాచారం ఆలయ చైర్మెన్ హరిపంతులు ,బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాద్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్,బీఆర్ఎస్ గజ్వేల్ మండలాద్యక్షులు బెండ మధు,గజ్వేల్ సర్పంచుల ఫోరం మండలాద్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డరి రవీందర్ రావు,అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, వంటి మామిడి మార్కెట్ డైరెక్టర్ కటకం ప్రవీణ్ చారి,బీఆర్ఎస్ గ్రామాద్యక్షులు టి.అకయ్ రెడ్డి, రెడ్డి సంఘ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు, మొర్సు శ్రీనివాస్ రెడ్డి, పాపోల్ల రాజు, శ్రీకాంత్, ఉపాద్యాయులు పద్మారెడ్డి,వందన, రమణారావు, శ్రీనివాస్ రావు, విద్యాకర్ రెడ్డి,నాగేశ్వరరావు, రజిని,లావణ్య, వెంకటేశ్వర రెడ్డి, రమకాంత్ రావు,బ్రమరాంభ, రజిని, సిద్దయ్య, తదితరులున్నారు.

కేసీఆర్ నాయకత్వంతోనే దేశాభివృద్ధి

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి
నవతెలంగాణ-చేర్యాల

కేసీఆర్ నాయకత్వంతోనే దేశం అభివృద్ధి చెందుతుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు.సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలి మిట్ట మండలాలకు చెందిన బీఆర్ఎస్,ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో రైతులకు రైతు బీమా, రైతు బంధు,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.250 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను ఎమ్మెల్యే కట్ చేశారు.ఈ కార్యక్రమంలో చేర్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప,వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి,కౌన్సిలర్లు, చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాల ఎంపీపీ లు ఉల్లంపల్లి కరుణాకర్,బద్ది పడగ కృష్ణా రెడ్డి, తలారి కీర్తన,కొమురవెల్లి జెడ్పిటిసి సిలివేరు సిద్ధప్ప,కొమురవెల్లి దేవస్థానం కమిటీ చైర్మన్ గీస బిక్షపతి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్,వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు పెడుతల ఎల్లారెడ్డి,రైతు బంధు మండల కోఆర్డినేటర్ తాడెం రంజిత,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఉళ్ళెంగల ఏకానందం,ముస్త్యాల బాల నరసయ్య, పార్టీ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం,నాయకులు శివగారి అంజయ్య,తాటికొండ సదానందం,పచ్చిమడ్ల మానస, యాట బిక్షపతి, మండలాల సర్పంచ్ లు,ఎంపీటీసీ లు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు బి ఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు తాడెం వెంగళరావు, స్థానిక సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, నాయకులు కలిసి కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, టెలి కం బోర్డు మెంబర్ సోమ సత్యనారాయణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ తానిష, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్ : గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామ పరిధిలోని అక్కారం గోడౌన్స్ చైర్మన్ కల్లెపు నవీన్ రావు , గోడౌన్స్ ఇంచార్జి చెప్యాల రాజేశ్వర్ రావు. అధ్వర్యంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు 69 జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి హమాలీ కార్మికులకు స్వీట్ పంచి శుభకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో హమాలీ అధ్యక్షుడు ఎం. చంద్రం, ఉపాధ్యక్షుడు యాదగిరి,నాయకులు పాండు, వెంకటేష్ ,తదితరులున్నారు.

నవతెలంగాణ-వర్గల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిరోజు సందర్భంగా సర్ఫ్ ఉద్యోగ సంఘాల స్టేట్ జేఏసీ పిలుపుమేరకు గజ్వేల్ నియోకవర్గంలోని వర్గల్,ములుగు, మర్కుక్, మండలలా సీసీలు వర్గల్ మండలంలో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు. వర్గల్ మండలంలో మండల మహిళా సమాఖ్య భవనంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిసి సుభాష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని అలాగే భారత దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కార్యక్రమంలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సెర్ఫ్ ఉద్యోగులలు, సీసీలు నర్సింలు, సత్యనారాయణ, పద్మలత,సాయిలు, ములుగు మండలం సీసీ లు నర్సింలు, భాస్కర్ రెడ్డి, మర్కుక్ హరిచెంద్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దౌల్తాబాద్ : మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని కస్తూర్బా బాలికల పాఠశాలలో శుక్రవారం స్థానిక వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ ఇప్ప లక్ష్మి పోచయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ వద్ద సంవత్సరాలు అష్ట ఆరోగ్యాలతో జీవించాలన్నారు ఆయన రాష్ట్రాన్ని కాకుండా దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి రాష్ట్రాన్ని ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలు చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముత్యం గారి యాదగిరి, కలియులోదిన్ నాగరాజు, రాజు, రామ గౌని నాగరాజు గౌడ్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుబ్బాక రూరల్ : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని పద్మనాభునిపల్లి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ముక్కపల్లి కనకయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ గారి 69వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేసీఆర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకుని శుక్రవారం ఉపాధి హామీ కార్మికులతో గ్రామ సర్పంచ్, ఫీల్డ్ అసిస్టెంట్లు కనకయ్య కలిసి కేక్ కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కండ్లకొయ్య పర్శారాములు,మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగం, బీఆర్ఎస్ నాయకులు కె. యాదగిరి, రాములు, ఉపాధి హామీ కార్మికులు యాదయ్య, శ్రీనివాస్, రాజయ్య, పోచవ్వ, సత్తవ్వ, తదితరులు ఉన్నారు.













క్యాంపులో సీఎం జన్మదిన వేడుకలు

నవతెలంగాణ -గజ్వేల్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి గజ్వేల్ శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుక సందర్భంగా శుక్రవారం గజ్వేల్ మున్సిపల్ 14 మంది సభ్యులు క్యాంపులో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి సీఎం కేసీఆర్ నిండు నూరేళ్ల జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి చందన, దుంబాల లక్ష్మి, శ్యామల, అర్చన, వరలక్ష్మి, సహిన, బాలమణి, శిరీష, రజిత, విద్యారాణి, బాలేష్, కూరాకుల శ్రీనివాస్, అత్తిలి శ్రీనివాస్, రహీం, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్, మల్లేష్ యాదవ్, కిషన్ రెడ్డి, రవీందర్, సమీర్, కనకయ్య, శివకుమార్. రాజు తదితరులు ఉన్నారు.



ఉత్సవాలకు ముస్తాబైన స్వయంభూ శంభు లింగేశ్వర దేవాలయం

- వర్గల్ నుంచి అలిగి వచ్చినట్టు ఆనవాళ్లు ఉన్నాయి
- ఎత్తైన గుట్టపై వెలిసిన దేవాలయం
- మూడు రోజుల పాటు ఉత్సవాలు
- భారీగా తరలి రానున్న భక్తులు



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి ఉత్సవాలకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. 17 18 19 మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు భారీ సంఖ్యలో ప్రజలు ఆలయానికి వస్తారు. ఈ కొండపైన వెలచిన స్వయంభూ శంభు లింగేశ్వర దేవాలయం లో ఉన్న శంభో దేవుడు వర్గల్ మండల కేంద్రం నుంచి అలిగి వచ్చినట్లు దౌల్తాబాద్ గ్రామ శివారులో శివుని పాదాలు ఉన్నట్లు ఆనవాళ్ల ఉన్నాయి. సుమారుగా 500 సంవత్సరాల నుండి అంచలంచలుగా ఆలయం అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగి దేశ విదేశాల్లో స్థిరపడ్డ భక్తులు కూడా ఈ ఆలయానికి ప్రతి ఏటా విరాళాలు ఉదయిస్తున్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఆలయం అభివృద్ధి చెందుతూ వస్తుంది . సుమారు వంద సంవత్సరాల క్రితం కొండపైకి భక్తులు వెళ్లడానికి మెట్లు లేకపోవడంతో దౌల్తాబాద్ పట్టణానికి చెందిన సిరి గారి బాలయ్య అనే రైతుకు సంతానం లేకపోతే నాకు సంతానం కలిగితే మెట్లు నిర్మిస్తానని మొక్కుకున్నాడు మొక్కిన సంవత్సర నాటికి పాప పుట్టడంతో ఆ పుణ్య దంపతులు వారు స్వర్గస్తుల అయేంతవరకు ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినంగా ప్రత్యేక పూజలు నిర్వహించేవారు .ప్రస్తుతం వారి వంశస్థులు సిరి గారి శ్రీనివాస్ ,శివకుమార్ ఇద్దరు అన్నదమ్ములు ప్రతి ఏటా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు . స్వయంభూ శంభు లింగేశ్వర దేవాలయానికి మొక్కిన వారి సంతానంలో ఎక్కువ మందికి శంభు లింగం, రాజలింగం, సుబ్బయ్య శివలింగం, శంకర్, శంకరయ్య, నందిని, నందీశ్వర్ లాంటి ప్రజలు తమ పిల్లల పేర్లు పెట్టుకోవడం జరుగుతుంది. ఇంత టెక్నాలజీ అభివృద్ధి. జరిగిన శివుని నామం కలిసి నట్లుగా పేర్లను నేటికీ పెట్టుకోవడం జరుగుతుంది.భక్తులు ప్రస్తుతం నడుస్తున్న సుమారు108 మెట్లను ఆదంపతులు నిర్మాణం చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రజలు కొండపైకి వెళ్లాలంటే ఈ మెట్ల మీద నుంచి వెళ్లడం జరుగుతుంది. ప్రతి ఏటా ఆలయ కమిటీ బృందం పాత మెట్లను మరమ్మతులు చేయడం జరుగుతుంది. కరోనా మహమ్మారి మూలంగా గత రెండు మూడు సంవత్సరాలు అంత అంత మాత్రాన జాతర ఉత్సవాలు నిర్వహించారు. కానీ ఈ సంవత్సరం అన్ని అంగులతో ఏరపాట్లు ఆలయ కమిటీ చేపట్టడం జరిగింది. ప్రస్తుతం ఉన్న స్వయంభు శంభు లింగేశ్వర దేవాలయానికి రకరకాల రంగులతో అందంగా అలంకరించి, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశాఉ. ఎత్తైన గుట్టపై స్వయంభు లింగరూపంలో అవతరించడంతో స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి అనే పేరు వచ్చిందని భక్తుల నమ్మకం. దానికి తోడు మహాశివరాత్రి రోజున శ్రీ స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దర్శనమిస్తాడని భక్తులు విశ్వసిస్తారు. ఉత్సవాలకు తరలిరానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇప్పటికే ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉత్సవాల సందర్భంగా మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు, యువతుల ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శివకుమార్ ఉత్సవాల్లో పాల్గొననున్నారు. వీరితోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో ప్రముఖ కళాకారులు అంజన్న ఆకునూరు దేవన్న, అమూల్యస్తుడు వేణు గజ్వేల్ నక్క శ్రీకాంత్, కమ్మరి తిరుపతి, ఆర్కెస్ట్రా నాగలక్ష్మి, సింగర్ ముకుంద హాజరుకానున్నారు. 18వ తేదీన అఖండ దీపారాధన, గణపతి పూజ, రుద్రాభిషేకం, గోమాత పూజ, దేవతామూర్తులకు చెరువులో స్నానాలు చేయించడం, రాత్రి శివపార్వతుల కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఉంటుంది. అగ్నిగుండాలు తొక్కడం, వీరభద్రుడి దివిటీలు, 19న ఎడ్లబండ్ల ఊరేగింపు కార్యక్రమం ఉంటుంది. ఉత్సవాల సందర్భంగా అగ్నిగుండాలు తొక్కడం, ఎడ్ల బండ్ల ఊరేగింపు ప్రధాన ఆకర్షనగా నిలవనున్నాయి. 18వ తేదీన భరత్ కళాబృందం కుక్కల ఐలయ్య ద్వారా బ్రహ్మాండంగా ఒగ్గు కథలు నిర్వహించబడుతాయి. ఇప్పటికే ఆలయ ప్రాంగణంలో ప్రత్యే లైటింగ్ ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా మంచినీటి సదుపాయం, బస చేయడానికి గల ఏర్పాట్లను ఆలయ కమిటీ పూర్తి చేసింది. కాగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించానికి పోలీసులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. శాంతియుతంగా ఉత్సవాలను పూర్తి చేయడానికి ఆలయ కమిటీ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుంది.





అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం- ఆది వేణుగోపాల్ (ఆలయ కమిటీ చైర్మన్)

శ్రీ స్వయంభు లింగేశ్వర స్వామి ఆలయ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌక ర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేయడం తోపాటు మంచినీటి వసతిని ఏర్పాటు చేశాం. భక్తుల తాకిడి ఈసారి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు కల్పించాము.

నస్కల్ జెడ్పీహెచ్ఎస్‌లో స్వ పరిపాలన దినోత్సవం



నవ తెలంగాణ - నిజాంపేట్

నిజాంపేట్ మండల పరిధిలోని నస్కల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఉపాధ్యాయులుగా వారి వారి ప్రతిభను కనబరిచారు. ఎంఈఓ గా డీఈవోగా వాళ్ళ యొక్క విధులను బాధ్యతయుతంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య మాట్లాడుతూ పిల్లలు పై స్థాయికి వెళ్లి మంచి మంచి ఉద్యోగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. డీఈవోగా ఎండి మిస్బా డి వై ఈ ఓ గా ఎండి జైబా హెచ్ఎం గా సిహెచ్ సబిత తో పాటు 30 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్ నర్సింలు ఏ శ్రీనివాసరెడ్డి ప్రదీప్ కుమార్ బాలయ్య రమేష్ మహేందర్ సురేందర్ ఫాతిమా బేగం దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

కంటి వెలుగుతో అంధత్వ నియంత్రణ

కూరెళ్ళ గ్రామ సర్పంచ్ గాజుల రమేష్



నవతెలంగాణ-కోహెడ : అంధత్వ నియంత్రణకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతగానో సహకరిస్తుందని కూరెళ్ళ గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కూరెళ్ళ గ్రామపంచాయితి కార్యాలయం వద్ద రెండోవిడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందించనున్నట్లు తెలిపారు. గ్రామస్థులు కంటి వెలుగు కార్యక్రమాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సురేష్, ఎంపీటీసీ జాగిరి కుమారస్వామి, డాక్టర్ శ్రుతి, ఆప్తాలజీ శ్రీనివాస్, డీఈవో సంపత్, మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి ఎల్లయ్య, కార్యదర్శి వేణు, ఏఎన్ఎం ఎలీషా, ఐకెపీ సీసీ రమేష్, వార్డు సభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవీందర్, ఈగ మల్లయ్య, కోనవేని మంజుల, ఇట్టవేని రేణుక, బండారి నరేష్, చిట్యాల లక్ష్మి, సంపంగి రాంచంద్రం, ఆశా కార్యకర్తలు వసంత, అంజలి, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళ సంఘాల అధ్యక్షులు, నాయకులు లింగయ్య, కొమురయ్య, వెంకన్న, శంకరయ్య, పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కెసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కెసీఆర్ 69వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, జెడ్పీటీసీ నాగరాజు శ్యామల మధుసూదన్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్‌లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసీఆర్ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలోకి తీసుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. రానున్న రోజుల సుఖసంతోషాలతో మెదలాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాలసర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, అన్ని గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

హాస్టల్ ఖాళీ చేయాలంటూ ప్రిన్సిపాల్ ఆదేశాలు

- ఎక్కడికెళ్లాలో తోచని స్థితిలో విద్యార్థినులు
- ప్రభుత్వ దంత వైద్యకళాశాలలో దుస్థితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీడీఎస్ పూర్తి చేసి ఇంటర్న్‌షిప్ కోసం ఎదురు చూస్తున్న ప్రభుత్వ దంత కళాశాల విద్యార్థినులు వసతి సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వారుంటున్న హాస్టల్‌ను ఖాళీ చేసి వెళ్లాలని ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ ఆదేశాలు జారీ చేయడంతో ఉన్నఫళంగా ఎక్కడికెళ్లాలో దిక్కుతోచని స్థితిలో వారు బిక్కుబిక్కుమంటున్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఇంటర్న్ షిప్ కోసమున్న విద్యార్థినీలకు వసతి లేదని చెప్పడం, ఉన్న వసతిలోనే సర్దుకుంటూ ఉంటామని విద్యార్థులంతా చెబుతున్నా ...కుదరదని తేల్చి చెబుతుండటంతో గత 15 రోజులుగా హైదరాబాద్ లోని డెంటల్ కళాశాల విద్యార్థినీలు ఆందోళనకు గురవుతున్నారు. 2018లో బీడీఎస్ లో చేరిన 77 మందిలో 42 మంది విద్యార్థినీలున్నారు. ఆయా విద్యార్థినులకు ఉస్మానియా ఆస్పత్రి ఆవరణలోనే వసతిని కల్పించారు. ఈ హాస్టల్ లోనే బీడీఎస్ మొదటి, రెండో, మూడో సంవత్సరం చదివే విద్యార్థులతో పాటు ఇంటర్న్ షిప్ కోసం ఎదురు చూస్తున్న వారు, నెల రోజుల్లో ఇంటర్న్ షిప్ అయిపోయి వెళ్లిపోయే విద్యార్థినీలు కూడా ఉన్నారు. గతేడాది కూడా ఇలాంటి వసతి సమస్యే తలెత్తితే అప్పటికే విద్యార్థినీలు చెల్లిస్తున్న రూ.800 హాస్టల్ ఫీజును రూ.1,200కు పెంచి సర్దుబాటు చేశారు. మరో వైపు ప్రస్తుతం ఇంటర్న్ షిప్ పూర్తి కావస్తున్న విద్యార్థినీలు 40 మంది వరకు నెల రోజుల్లో హాస్టల్ ఖాళీ చేసి వెళ్లనున్నారు. తాజాగా ఇంటర్న్ షిప్ కోసం ఎదురు చూస్తున్న వారు కనీసం హాస్టల్ ఫీజు పెంచైనా సరే.... తమను అక్కడే కొనసాగనివ్వాలని ప్రిన్సిపాల్ ను వేడుకున్నారు. అయినప్పటికీ కచ్చితంగా ఖాళీ చేయాల్సిందే అన్నట్టు ఆదేశిస్తుండటంతో ఏడాది పాటు బయట హాస్టళ్లో ఉండటమనేది ఖర్చుల రీత్యా, రవాణాపరంగా తమకు ఇబ్బందిగా ఉంటుందని విద్యార్థినీలు వాపోతున్నారు. పైపెచ్చు బయటి హాస్టళ్లలో తమకున్న పుస్తకాలు పెట్టుకునేందుకు సరిపడా వసతి కూడా ఉండదని చెబుతున్నారు. దీనికి తోడు పేద కుటుంబాల నుంచి వచ్చిన చాలా మంది విద్యార్థినీలకు బయట హాస్టళ్లో ఉండటం మరింత కష్టమని చెబుతున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయంలో జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

కొనసాగించాలి...

2018 బ్యాచ్ విద్యార్థినీలను యథావిధిగా హాస్టల్లో ఉండేందుకు అనుమతించాలని ఆల్ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహ్మద్ మంజూర్ డిమాండ్ చేశారు. బయట ఉంటే భద్రతా పరంగా ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతాయని విద్యార్థినీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత ఇంటర్నీలు ఖాళీ చేసేంత వరకు మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం డార్మిటరీని ఉపయోగించు కుంటూ, మూడో సంవత్సరం పూర్తయిన వారికి యథావిధిగా హాస్టల్లో కొనసాగించాలని కోరారు.

మెట్రోకు 'నుమాయిష్' జోష్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్(నుమాయిష్) హైదరాబాద్ మెట్రో రైల్‌కు జోష్ నింపింది. నగరంలో 46 రోజులపాటు జరిగిన నుమాయిష్‌కు ప్రజలు పోటెత్తిన ఫలితంగా మెట్రోకూ ప్రయాణికుల తాకిడి పెరిగింది. మెట్రోకు చెందిన రెండు కారిడార్లు.. మియాపూర్-ఎల్బీనగర్, రాయ్‌దుర్గ్-నాగోల్ రూట్‌లో జనవరి 1వ తేదీ నుంచి ఈ నెల 15వ తేదీ వరకు సుమారు 1.9 కోట్ల మంది ప్రయాణించారు. ఇందులో ఒక్క నాంపల్లి స్టేషన్‌కే దాదాపు 11 లక్షల మంది రాకపోకలు సాగించినట్టు మెట్రో వర్గాలు వెల్లడించాయి. అంతేగాక నాంపల్లి ఎగ్జిబిషన్‌కు వచ్చే సందర్శకులతో పాటు ప్రయాణికులకు మెట్రో అదనపు సౌకర్యాలు కల్పించింది. హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జనవరి ఒకటో తేదీన 82వ నుమాయిష్ ఎగ్జిబిషన్ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. విభిన్న సంస్కృతులు, ఆహార అలవాట్లు, వివిధ రాష్ట్రాల ఉత్పత్తులకు వేదికగా నుమాయిష్ నిలిచింది.

ఈ నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో సంస్థ ట్రైన్‌ల సర్వీసుల్లో మార్పులు చేసింది. నుమాయిష్ జరిగినన్ని రోజులు మెట్రో రైలు సేవలను రాత్రి సమయంలో గంట పొడిగించింది. అంటే అర్ధరాత్రి 12గంటల వరకు మెట్రో రైళ్లను నడిపారు. సాధారణ రోజుల్లో టర్మినల్ స్టేషన్‌లు అయిన ఎల్బీనగర్, మియాపూర్, నాగోల్, రాయదుర్గం నుంచి రాత్రి 11గంటలకే చివరి మెట్రో రైలు అందుబాటులో ఉంటుంది. నుమాయిష్ నేపథ్యంలో చివరి సర్వీసు అర్ధరాత్రి 12గంటలకు బయలుదేరుతుందని మెట్రో ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేగాక, ఈ పొడిగింపు మియాపూర్-ఎల్బీనగర్(రెడ్ లైన్), నాగోల్ నుంచి రాయదుర్గం(బ్లూ లైన్) కారిడార్‌కు మాత్రమే అధికారులు పరిమితం చేశారు. ఎగ్జిబిషన్‌కు వచ్చే ప్రయాణికుల రద్దీ కారణంగా ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయడంతోపాటు ఎగ్జిబిషన్ నడిచినంత కాలం గాంధీభవన్ మెట్రో స్టేషన్‌లో ఉండే ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 4 టిక్కెట్ కౌంటర్ల స్థానంలో 6కు పెంచారు. సందర్శకుల కోసం అదనపు సౌకర్యాలు కల్పించారు. మొత్తానికి ఎగ్జిబిషన్ సాగిన ఈ 46 రోజుల్లో దాదాపు 1.9కోట్ల మంది ప్రయాణికులను మెట్రో రైల్‌లో వారివారి గమ్యస్థానాలకు చేర్చి రికార్డు సృష్టించింది.

హెచ్ఎంఆర్‌కు నుమాయిష్ సత్కారం

గ్రేటర్‌వాసులు నాంపల్లి ఎగ్జిబిషన్‌కు సులువుగా చేరుకునేందుకు మెట్రో రైలు అధికారులు కృషి చేశారు. ఎగ్జిబిషన్‌కు వచ్చే సందర్శకులకు అదనపు సౌకర్యాలు కల్పించిన హెచ్ఎంఆర్‌ను ఏఐఐఈ(నుమాయిష్) సొసైటీ-2023 ఘనంగా సత్కారించింది.

18 నుంచి సెలబ్రిటీ క్రికెట్ లీగ్ - 2023

నవతెలంగాణ-హైదరాబాద్ : సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్) 2023 మునుపెన్నడూ లేనంతగా మరింత వినోదాత్మకంగా ఉంటుందని వాగ్దానం చేసే అద్భుతమైన సీజన్లో తిరిగి వచ్చింది. సరికొత్త ఫార్మాట్ను పరిచయం చేసేందుకు సిద్ధమైంది. క్రికెట్ చరిత్రలోనే మొదటిసారిగా టీ20 మ్యాచ్ 10 ఓవర్ల 2 ఇన్నింగ్స్లో ఆడనున్నారు. ఈ సరికొత్త ఫార్మాట్లో చలనచిత్ర పరిశ్రమలకు చెందిన (తెలుగు వారియర్స్, కర్నాటక బుల్డోజర్స్, చెన్నై రైనోస్, కేరళ స్ట్రైకర్స్, బెంగాల్ టైగర్స్, భోజ్పురి దబాంగ్స్, ముంబై హీరోలు, పంజాబ్ దే) ఎనిమిది టీమ్లు ప్రాతినిధ్యం వహించనున్నాయి. సినిమా స్టార్స్ అందరూ కలిసి ఆడే ఈ క్రికెట్ తో తమ అభిమానులకు మరింత వినోదాన్ని అందించనున్నారు. స్కిల్ బేస్డ్ గేమింగ్ ప్లాట్ఫారమ్ - ఏ23 ఆన్బోర్డింగ్ను ఈ సీజన్ ప్రెజెంటింగ్ స్పాన్సర్గా సీసీఎల్ ప్రకటించింది. పార్లే సీసీఎల్ -2023కి టైటిల్ స్పాన్సర్ ఉంది.ఫిబ్రవరి18వ తేదీ నుంచి రాయ పూర్, జైపూర్, బెంగళూర్, త్రివేండ్రం, జోద్ పూర్, హైదరాబాద్ లలో ఈ పోటీలు జరగనున్నాయి. మార్చి 19వ తేదీ ఫైనల్ పోరు జరుగుతుంది.

బాదంపప్పును రోజూ తినడం వల్ల మధుమేహ ప్రమాదం తక్కువే

నవతెలంగాణ-హైదరాబాద్: ప్రతి రోజూ బాదంపప్పును 12 వారాల పాటు తినడం వల్ల ఇన్సులిన్ ప్రతిరోధకత తగ్గడంతో పాటుగా పాన్ క్రియాటిక్ పనితీరు మెరుగుపడటం, బ్లడ్ గ్లూకోజ్ స్థాయి నియంత్రణలో సహాయపడుతుందని నూతన అధ్యయనం వెల్లడించింది. బాదములు ప్రతి రోజూ తినడం వల్ల ఆరోగ్యమూ మెరుగుపడుతుంది. ఈ అధ్యయనానికి చెన్నైలోని మద్రాస్ డయాబెటీస్ రీసెర్చ్ ఫౌండేషన్ వద్ద చీఫ్ ఆఫ్ డయాబెటీస్ రీసెర్చ్, అధ్యక్షులు విశ్వనాథన్ మోహన్, ఎండీ, పీహెచ్, డీఎస్సీ నేతృత్వం వహించగా, ఆర్ఎం అంజన, ఎండీ, పీహెచ్, వైస్ ప్రెసిడెంట్ - మద్రాస్ డయాబెటీస్ రీసెర్చ్ ఫౌండేషన్, రిచార్డ్ మ్యాట్స్, పీహెచ్, ఎంపీహెచ్, ఆర్డీ, డిస్టింగ్విష్డ్ ప్రొఫెసర్, న్యూట్రిషన్ అండ్ పబ్లిక్ హెల్త్-పుర్డ్యు యూనివర్శిటీ, జోర్డీ సలాస్, ఎండీ, పీహెచ్, ప్రొఫెసర్ ఆఫ్ న్యూట్రిషన్ అండ్ బ్రోమటాలజీ (ఫుడ్ సైన్స్) యూనివర్శిటాట్ రోవిరా ఐ విర్జి వాల్తేర్ విల్లెట్, ఎండీ, డాక్టర్ పీహెచ్, ప్రొఫెసర్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ న్యూట్రిషన్, హార్వార్డ్ యూనివర్శిటీ లు తగిన సహకారం అందించారు. డా. మోహన్ మాట్లాడుతూ...తమ బాదముల వినియోగదారులలో శరీర బరువుతో పాటుగా బ్లడ్ షుగర్ కూడా మెరుగుపడిందన్నారు. పీహెచ్ స్కాలర్ గాయత్రి రాజగోపాల్ మాట్లాడుతూ... బాదములు తింటున్న వ్యక్తులలో బీటా సెల్స్ వృద్ధి చెందడం చూశామన్నారు. పాన్ క్రియాస్లో ఉండే ఈ కణాల వల్ల ఇన్సులిన్ మెరుగుపడుతుందన్నారు.

ఎమ్మెల్యేల ఎర కేసులో ..

హైకోర్టు తీర్పుపై స్టేకి సుప్రీం నిరాకరణ



న్యూఢిల్లీ : ఎమ్మెల్యేల ఎర వ్యవహారంపై హైకోర్టు ఇచ్చిన తీర్పు మీద సుప్రీం కోర్టు స్టేకు నిరాకరించింది. ఈ కేసుపై దాఖలైన పిటిషన్లను శుక్రవారం ధర్మాసనం విచారణ జరిపింది. కనీసం విచారణ పూర్తయ్యేంత వరకూ ఎవరినీ అరెస్ట్ చేయవద్దని సీబీఐకు ఆదేశాలు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనపై కూడా సుప్రీం కోర్టు స్పందించ లేదు. సీబీఐను తాము కంట్రోల్ చేయలేమని జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంటూ తదుపరి విచారణ ఈనెల 27కి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది దుష్యంత్ దవే, బీజేపీ తరఫున సీనియర్ న్యాయవాది జెఠ్మలానీ వాదనలు వినిపించారు. ఈ కేసులో నిందితులపై నమోదైన కేసులు తీవ్రమైనవనీ, ఈ వ్యవహారం ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించేదిగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది దవే కోర్టుకు తెలిపారు. కేసు వివరాలను సీఎం కేసీఆర్ మీడియాకు తెలిపారనీ, ఆయనే స్వయంగా లీక్ చేశారని బీజేపీ తరఫున సీనియర్ న్యాయవాది జెఠ్మలానీ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. కేసుకు సంబంధించిన ఇంకా చాలా విషయాలు తమ వద్ద ఉన్నాయనీ, సీబీఐ, ఈడీ కూడా రోజు లీకులు ఇస్తున్నాయన్నాయని దవే అన్నారు. కేంద్రంలోని అధికార పార్టీకి వ్యతిరేకంగా ఆధారాలున్నాయని తెలిపారు. కేసును సీబీఐకి ఇవ్వాల్సిన అవసరం ఏముందని, కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్న సీబీఐ బీజేపీపై ఎలా విచారణ చేస్తుందని దవే ప్రశ్నించారు. ఈ కేసుకు సంబంధించి తనకు ఎక్కువ సమయం కావాలని దవే కోరుసు కోరారు. అనంతరం ధర్మాసనం స్పందిస్తూ ఈనెల 27న దీనిపై విచారణ చేపట్టనున్నట్టు తెలిపింది. ఆ రోజు కోర్టు జాబితాలో ఉన్న అన్ని కేసులు ముగిసిన తరువాతే దీనిపై విచారణ చేపడతామని స్పష్టం చేసింది. ఎమ్మెల్యేలకు ఎర వ్యవహారంపై దర్యాప్తును తెలంగాణ హైకోర్టు సీబీఐకి అప్పగించింది. ఈ తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఎమ్మెల్యేల కేసు సీబీఐ చేతికి వెళ్తే ఉపయోగం ఉండదని, ఇప్పటి వరకు జరిగిన విచారణ అంతా... పక్కదారి పడుతుందని ఈనెల 7, 8ల్లో జరిగిన విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాదులు దుష్యంత్ దవే, సిద్ధార్థ లుత్రాలు ప్రత్యేకంగా వాదనలు వినిపించారు. వెంటనే హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని న్యాయస్థానాన్ని కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు సీజేఐ ధర్మాసనం నిరాకరించింది.

కేంద్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తెరపైకి మరో వివాదం

సీబీఐ అధికారులు పత్రాలు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారనీ, స్టేటస్ కో ఇవ్వాలని న్యాయవాదులు సీజేఐకు విజ్ఞప్తి చేశారు. ఒకసారి సీబీఐ చేతికి వెళితే... కేసు వెనక్కి రావడం కష్టం అవుతుందన్నారు. వాదనలు విన్న అనంతరం స్టేటస్ కో ఇవ్వడానికి కూడా ధర్మాసనం నిరాకరించింది. కేసులో మెరిట్స్ ఉంటే రివర్స్ చేస్తూ ఆదేశాలు ఇస్తామని ధర్మాసనం పేర్కొంటూ... తదుపరి విచారణ శుక్రవారం (17 తేదీ) నాటికి వాయిదా వేసింది.

బీజేపీని నిలువరించడమే మా లైన్

ఎన్నికల పొత్తులపై బీఆర్ఎస్‌తో చర్చించలేదు

- రాబోయే ఎన్నికల్లో సీపీఎంతో కలిసి పోటీ :

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎవరు అధికారంలోకి రావాలో, ఎవరు రాకూడదో నిర్ణయించే శక్తి సీపీఐ, సీపీఐ(ఎం) పార్టీలకుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. బీజేపీని నిలువరించడమే మా లైన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ మగ్దూంభవన్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో కూనంనేని వివరాలను వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో సీపీఐ(ఎం)తో కలిసే పోటీ చేస్తామన్నారు. ఖమ్మంలో సీపీఐ రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తామనీ, ప్రజా సమస్యలపై ఉమ్మడిగా పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇరు పార్టీలు ఐక్యంగా బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహిస్తాయని తెలిపారు. ఎన్ని ఇబ్బందులొచ్చినా సరే.... ఈ సారి ఎన్నికల్లో కలిసే ఉండాలని రెండు పార్టీలు నిర్ణయించాయని తెలిపారు. తమ ప్రయోజనాలు దెబ్బతినకుండా ఇతరులతో కలుస్తామని తెలిపారు.

అనామకుల కామెంట్లకు స్పందించం....

ఎవరో అనామకులు, రోజుకో పార్టీ, రంగు మార్చే వారు కమ్యూనిస్టులకు రెండు, మూడు సీట్లు బీఆర్ఎస్ ఇస్తుందనీ, అసలు ఎమ్మెల్యే సీట్లే ఇవ్వడం లేదంటూ చేసే ప్రచారానికి తాము స్పందించబోమని తెలిపారు. కమ్యూనిస్టుల విశిష్టతను దెబ్బతీసే ఊహాగానాల వార్తలు సరిగాదన్నారు. ఏదైనా చేస్తే తామే మీడియాకు చెబుతామన్నారు. పోడు భూముల విషయంలో నాలుగు జెండాలేసుకుని వస్తారంటూ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఆ నాలుగు జెండాలే పోడు భూముల సమస్యను పరిష్కరించే అనివార్యతను తీసుకొచ్చాయని గుర్తుచేశారు. కమ్యూనిస్టు పార్టీ ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా ఉందని తెలిపారు. సింగరేణి ప్రాంతంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పూర్తిగా, నల్లగొండ, కరీంనగర్ జిల్లాల్లో సగం, హైదరాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాల్లోనూ పార్టీ ప్రభావం ఉందని స్పష్టం చేశారు. 119 నియోజకవర్గాల్లో పార్టీ కమిటీలను వేయనున్నట్టు ప్రకటించారు. తమ అవసరం ఉందనుకుంటే బీఆర్ఎస్ కలిసి వస్తుందనీ, లేదంటే ఎవరి దారి వారిదేనని స్పష్టం చేశారు. పార్టీని ఎలా నడిపించాలో, ఎలా ముందుకు తీసుకెళ్లాలో తమకు తెలుసన్నారు.

ఆదానీ కుంభకోణంతో దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతున్నా ప్రధాని మోడీ కనీసం విచారణకు ఆదేశించలేదని విమర్శించారు. పోడు భూముల విషయంలో సీఎం కేసీఆర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. అయితే అటవీ చట్ట ప్రకారం ఆ ప్రాంతంలో 75 ఏండ్లు పైగా నివాసమున్న గిరిజనేతరులకు కూడా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలను పెంచే ఆలోచన మానుకోవాలనీ, అనివార్యమైతే అలాంటి నిర్ణయం తీసుకునే ముందు సామాన్యులకు భారం కాకుండా వినియోగదారులతో చర్చించాకే నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

రబీ పంటల ప్రాంతాల్లో 24 గంటలు విద్యుత్ రాక ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. ఆర్టీసీలో యూనియన్లకు అనుమతించాలని డిమాండ్ చేశారు. పోలీసు నియామకాల్లో దేహధారుఢ్య పరీక్షల నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, పశ్యపద్మ, కలవేన శంకర్, తక్కెలపల్లి శ్రీనివాస్, ఎన్.బాలమల్లేష్, బాగం హేమంతరావు, ఎం.బాలనర్సింహ, ఈటి.నరసింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో

పారిశుధ్య కార్మికులను నియమించండి

సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో పారిశుధ్యం, ఇతర పనుల కోసం సర్వీసు పర్సన్లను నియమించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ శుక్రవారం ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, గిరిజన సంక్షేమ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పారిశుధ్యం, ఇతర సర్వీసు పనులను గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు నిర్వహించాలంటూ 2020, సెప్టెంబర్‌లో ఆదేశించారని గుర్తు చేశారు. ఈ నిర్ణయం చేసినప్పుడే ప్రభుత్వ విద్యాసంస్థల్లో పారిశుధ్యం, ఇతర సర్వీసు పనులు అవి చేయలేవని చెప్పామని తెలిపారు. కానీ నేటి వరకు అదే విధానం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మరుగుదొడ్లను రోజుకు మూడుసార్లు శుభ్రం చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత, కారిడార్, గదులను ఊడ్చాలని వివరించారు. ఉదయం తాళాలు తీయాలనీ, సాయంత్రం వేయాలని పేర్కొన్నారు. కుర్చీలు, బల్లలు, బెంచీలపై దుమ్ము దులపాలని సూచించారు. పీరియెడ్ వారీగా బెల్ కొట్టాలని తెలిపారు. తరగతి గదుల్లోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు నోటీసులు అందించాలని పేర్కొన్నారు. ఈ పనులు చేసేందుకు పాఠశాల/కళాశాల ప్రారంభం నుంచి ముగించే వరకు వ్యక్తి ఉండాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నచోట ఒకరికంటే ఎక్కువ మందిని నియమించాలని కోరారు. అయితే పూర్తిస్థాయిలో అలాంటి వ్యక్తులను నియమించేందుకు ఆర్థిక స్తోమత లేదంటూ గ్రామపంచాయతీలు, మున్సిపాల్టీలు, కార్పొరేషన్లు చెప్తున్నాయని వివరించారు. మన ఊరు-మనబడి పథకంలో బడులను బాగు చేస్తున్నారని తెలిపారు. నీటి సరఫరాతో కూడిన మరుగుదొడ్లను నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. కానీ పారిశుధ్యం కోసం వ్యక్తిని ప్రత్యేకంగా ఇవ్వకుండా స్థానిక సంస్థలకు వదిలేస్తే మళ్లీ ఎప్పటిలాగే ఉంటుందని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారని వివరించారు. ఈ అంశాలు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలుసనీ, సమస్య పరిష్కారం కోసం సీఎం కేసీఆర్ వైపు చూస్తున్నారని తెలిపారు. 2020కి ముందు విద్యాశాఖ ద్వారానే పారిశుధ్య కార్మికులను నియమించే విధానం ఉందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే పద్ధతిలో వారిని నియమించాలని కోరారు. ఇలాంటి నియామకాలు స్థానిక సంస్థల ద్వారా చేసినా అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. పది శాతం గ్రామపంచాయతీలు మాత్రం వాటి నిధుల నుంచి ప్రత్యేక ఒక వ్యక్తిని పాఠశాలకు నియమించారని తెలిపారు. మిగిలిన స్థానిక సంస్థలు మాత్రం ప్రత్యేకంగా నియమించేందుకు నిధుల్లేవంటూ ప్రకటిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

ఆర్ఎస్ఎస్ ర్యాలీ అనుమతి కేసు 20కి వాయిదా



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భైంసాలో ఆర్ఎస్ఎస్ ఈ నెల 19న వెయ్యి మందితో రూట్‌మార్చ్ నిర్వహించేందుకు అనుమతివ్వాలనే పిటిషన్‌పై హైకోర్టులో విచారణ 20కి వాయిదా పడింది. ఆర్ఎస్ఎస్ భైంసా ప్రతినిధి ఎస్.కృష్ణదాస్ దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్ జస్టిస్ విజయ్ సేన్‌రెడ్డి శుక్రవారం విచారించారు. ఇది దేశ వ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమమనీ, పోలీసులు అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలంటూపిటిషనర్ న్యాయవాది కోరారు. దీనిపై ప్రభుత్వ ప్లీడర్ రవీందర్ వాదనలు వినిపిస్తూ.. పోలీసులు ఇప్పటివరకు అనుమతి నిరాకరిస్తూ ఎలాంటి లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వలేదని చెప్పారు. సున్నిత ప్రాంతం కావడంతో గతంలో బీజేపీ సభకు కూడా భైంసాలో అనుమతి చ్చేందుకు ఇదే కోర్టు నిరాకరించదని గుర్తు చేశారు. పట్టణానికి 3 కిలో మీటర్ల దూరంలో రూట్‌మార్చ్‌ను జరుపుకోవాలని ఆదేశించన్నారు. 19న ముస్లింలు షబ్ ఇ బరాత్ ర్యాలీ నిర్వహిస్తారనీ, ఆర్ఎస్ఎస్‌కు కూడా ర్యాలీ నిర్వహిస్తే ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే తాము 20న(సోమవారం) లేదా మరో తేదీన నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోరారు. దీంతో న్యాయ మూర్తి.. దరఖాస్తును పరిశీలించి, అనుమతి ఇవ్వాలని ఆదేశించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత పిటిషనర్‌దేనని స్పష్టం చేశారు. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేశారు.

ఎంపీ అరవింద్‌కు వెసులుబాటు

సీఎం కేసీఆర్‌ను సోషల్ మీడియా వేదికగా కించపరిచారనే పోలీసుల కేసుల దర్యాప్తును నిలిపి వేయాలని కోరుతూ నిజామాబాద్ ఎంపీ అరవింద్ దాఖలు చేసిన కేసులో హైకోర్టు స్టే విధించింది. ఎంపీపై తదుపరి చర్యలు తీసుకో రాదని పేర్కొంటూ ప్రధాన న్యాయ మూర్తి ఉజ్జల్ భూయాన్ శుక్రవారం ఆదేశించారు. విచారణను ఏప్రిల్ 21కి హైకోర్టు వాయిదా వేశారు. కేసీఆర్‌ను కించపరిచేలా కార్టూన్‌ను పోస్ట్ చేశారంటూ అరవింద్ పై 2022 జనవరిలో వనస్థలిపురం, బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. బంజారా హిల్స్‌లో నమోదైన కేసులో ట్రయల్ కోర్టు విచారణ చేపట్టింది. దీనిపై స్టే విధించాలన్న అరవింద్ వినతిని హైకోర్టు ఆమోదించింది.

సీబీఐ కేసు కొట్టేయండి
మంత్రి సబిత విజ్ఞప్తి

ఓబుళాపురం మైనింగ్ అక్రమాలకు సంబంధించి సీబీఐ తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం విచారించింది. గనుల మంత్రిగా ఉన్న పాపానికి తనను కేసులో ఇరికించారనీ, తనపై సీబీఐ నమోదు చేసిన చార్జిషీట్‌ను రద్దు చేయాలని ఆమె కోర్టును కోరారు. దీనిపై విచారణను వచ్చే శుక్రవారం కొనసాగిస్తామని ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్ ప్రకటించారు.

చెరువు విస్తరణ పనులపై స్టే

నిర్మల్‌లోని నాయబ్ ట్యాంక్ ఫుల్ ట్యాంక్ లెవల్(ఎఫ్‌టీఎల్) పరిధిలో తాము తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకు ఎలాంటి రోడ్డును వేయొద్దంటూ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 17కు వాయిదా వేస్తూ ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారాంజీలతో కూడిన డివిజన్ బెంచ్ ఉత్తర్వులు జారీ చేసింది. ఎఫ్‌టీఎల్ పరిధిలో రోడ్డు నిర్మాణ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని సీనియర్ న్యాయవాది సూర్యకరణ్‌రెడ్డి కోరారు. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ, ఆ రోడ్డు 40 ఏండ్లుగా ఉందనీ, ఇప్పుడు విస్తరణ పనుల కోసమే నోటిఫికేషన్ వెలువడిందని తెలిపింది. దీనిపై హైకోర్టు, తాము తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి ప్రక్రియ చేపట్ట వద్దంటూ ఆదేశిస్తూ, విచారణను వాయిదా వేసింది.

హైకోర్టును ఆశ్రయించండి

న్యూఢిల్లీ : గిరిజన రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సుప్రీంకోర్టు సూచించింది. గిరిజన రిజర్వేషన్ల పెంపు జీవో వల్ల ఆదివాసీలకు నష్టం కలుగుతుందంటూ కోడెపాక రోహిత్, ఆధార్ సొసైటీలు దాఖలు చేసిన పిటిషన్లను శుక్రవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాదులు రంజిత్ కుమార్, ఎంఎస్‌రావు, న్యాయవాది అల్లంకి రమేశ్‌లు వాదనలు వినిపిస్తూ.. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. జీవో కొట్టివేయాలని కోరారు. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టునే ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. ధర్మాసనం సూచన మేరకు పిటిషనర్లు పిటిషన్లు ఉపసంహరించుకున్నారు.

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పై ఎన్జీటి జరిమానాకు సుప్రీం బ్రేక్

న్యూఢిల్లీ : పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్ట్ పై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటి) విధించిన 500 కోట్ల జరిమానాపై సుప్రీం కోర్టు స్టే విధించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో పర్యావరణ అనుమతులు ఉన్న 7.15 టీఎంసీల వరకు పని కొనసాగించుకునేందుకు మాత్రమే సుప్రీంకోర్టు అనుమతించింది. కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. తాగునీటి ఎద్దడిని ఎదుర్కోవద్దనీ, ప్రజలు ఇబ్బందులకు గురికాకూడదన్న ఉద్దేశంతోనే ఈ అవకాశం కల్పిస్తున్నట్టు స్పష్టం చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌ల ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో మెరిట్స్ ఆధారంగానే తగిన నిర్ణయాలు ఉంటాయని ధర్మాసనం తెలిపింది. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించారని ఎన్జీటీ విధించిన రూ. 500 కోట్ల జరిమానాపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్టే విధించింది. ఎన్జీటి జరిమానా విధిస్తూ.. ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌ల ధర్మాసనం విచారణ జరిపింది. ప్రతివాదులందరికి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో ప్రతివాదులు అంతా... కౌంటర్ అఫిడవిట్‌లు దాఖలు చేయాలని, ఆ తరువాత ఆరు వారాల్లో వాటికి సమాధానంగా రిజాయిండర్‌లు దాఖలు చేయాలని పిటిషనర్‌ను కూడా ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణ ఆగష్టులో చేపట్టనున్నట్టు తెలిపింది.

బహ్రాయిన్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం బహ్రెయిన్‌లో ఘనంగా నిర్వహించారు. సతీష్ కుమార్ కేక్ కట్ చేసి కేసీఆర్ కుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు బొలిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని పోరాడి సాధించమే కాక రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఎనిమిదిన్నరేండ్లుగా నిరుపేదల సంక్షేమం కోసం ఆయన అమలు చేస్తున్న ఎన్నో సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు. దేశంలో గుణాత్మక మార్పుకోసం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ జెండాను సైతం బహ్రెయిన్‌లో కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నిండు నూరేండ్లు ఆరోగ్యాంగా , సంతోషంగా ఉండి భారత దేశాన్ని అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ సెల్ ప్రధాన కార్యదర్శి పుప్పాల బద్రి, మగ్గిడి రాజేందర్, అన్నారం సుమన్ ,కార్యదర్శులు చెన్నమనేని రాజేందర్ ,సంగేపోలు దేవన్న , ఉత్కం కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదిన వేడుకలు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. పీవీ మార్గ్‌లోని థ్రిల్ టీలో భారీఎత్తున నిర్వహించిన వేడుకల్లో సీఎం కేసీఆర్ 69వ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేశారు. 10 వేల మందికి అన్నదానం చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎంపీ కె.కేశవరావు, మంత్రి గంగుల కమలాకర్,ఎమ్మెల్సీ వాణీదేవి, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, దానం నాగేందర్, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, పలువురు చైర్మన్లు, తదితర నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

హైటెక్ 110 సీసీ స్కూటర్ ఎక్స్ఓఓఎంను విడుదల చేసిన హీరో మోటోకార్ప్ -

నవతెలంగాణ-హైదరాబాద్ : స్కూటర్ కేటగిరీని ప ఎనర్నిర్వచిస్తూ, స్కూటర్ విభాగంలో టెక్-ఎనేబుల్డ్ జర్నీ తదుపరి దశను చార్ట్ చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద మోటారుసైకిళ్ళ, స్కూటర్ల తయారీదారు హీరో మోటోకార్ప్ కొత్త 110సీసీ స్కూటర్ - ఎక్స్ ఓఎం ను సంగారెడ్డిలో విడుదల చేసిం ది. ఈసందర్భంగా హీరో మోటోకార్ప్ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ రంజీవ్ జిత్ సింగ్ మాట్లాడుతూ... సంవత్సరాలుగా, హీరో మోటోకార్ప్ దేశాన్ని ఆకట్టుకున్న ఐకానిక్ బ్రాండ్లను పరిచయం చేసింద న్నారు. గొప్ప వినియోగదారు సంబంధాన్ని ఆస్వాదిస్తూనే ఉందన్నారు. హీరో ఎక్స్ఓఓఎం అసమానమైన శైలి, పనితీరుతో, స్కూటర్ సెగ్మెంట్ని పునర్నిర్వచించటానికి తాము తమ ప్రయాణంలో కొత్త మలుపు తీసుకొంటున్నామన్నారు. కొత్త హీరో ఎక్సఓఎం అనేది యువ భారతదేశ అవసరాలపై తమ లోతైన అవగాహన, తమ స్కూటర్ పోర్ట్ఫోలియోను బలోపేతం చేయడంలో సహాయపడే భవిష్యత్తు-ఆధారిత సాంకేతికతలను పరిచయం చేయాలనే తమ నిబద్ధత ఫలితమన్నారు. చీఫ్ టె క్నాలజీ ఆఫీసర్ డా. అరుణ్ జౌరా మాట్లాడుతూ.. కొత్త హీరో ఎక్స్ ఓఎం ఫ్యూచర్ మొబిలిటీ పరంగా డ్రైవ్ చేయాలనే తమ నిబద్ధతను పునరుద్ధరిస్తుందన్నారు. స్కూటర్ విభాగంలో స్పోర్టి క్యారెక్టర్తో వున్న ద్విచక్ర వాహనాలకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. హీరో ఎక్స్ ఓఎం దాని ఫ్యూచరిస్టిక్ స్ట్రక్చర్, ఇంజనీరింగ్ ఫ్లే, పనితీరుతో గొప్ప స్థానాన్ని పొందిందన్నారు.

2023 విండ్ ఫ్రీ ఏసిల లైన్ అప్ని ప్రకటించిన సాంసంగ్

నవతెలంగాణ-హైదరాబాద్ : శాంసంగ్ భారతదేశం అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, దాని 2023 ఎయిర్ కండీషనర్ల పరిధిని, దాని ప్రీమియమ్ విండ్ ఎయిర్ కండీషనర్లతో సహా ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈసందర్భంగా శాంసంగ్ ఇండియా వినియోగదారు ఎలక్ట్రానిక్స్ వ్యాపారం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోహన్దీప్ సింగ్ మాట్లాడుతూ... తాము తమ కొత్త లైన్-అప్ ఎయిర్ కండీషన్లు, శక్తివంతమైన కూలింగ్, చక్కటి సౌకర్యాన్ని అందించేవాటిని పరిచయం చేయడానికి చాలా ఆసక్తిగా ఉన్నామన్నారు. ఈ ఎయిర్ కండీషనర్లు శక్తివంతమైన కూలింగ్ యాంత్రాలే కాకుండా మల్టీ-స్టేజ్ ఫిల్టరేష్స్ ను, తక్కువ ఎనర్జీ వినియోగం, వినియోగదారుల అనుభవాన్ని ఒక అడుగు పైకి తీసుకెళ్ళడానికి గది ఉష్ణోగ్రత ఆధారంగా కూలింగ్ని సర్దుబాటు చేసే తెలివైన ఏఐ-సామర్థ్యం ఉన్న నియంత్రణల వంటి వివిధ ఫీచర్స్తో కూడా వస్తున్నాయన్నారు. ఇదికాకుండా మోహన్ దీప్ సింగ్ సిరీస్ కి సుతారంగా, శబ్దం లేకుండా చల్లని గాలిని వితరణ చేసే గాలి లేని ఒక అరుదైన ఫీచర్ ఉందన్నారు.

కరీంనగర్‌లో భారతదేశపు అతిపెద్ద టాయ్-ట్రైన్-నేపథ్య రెస్టారెంట్ ప్లాట్‌ఫాం 65 ప్రారంభం



నవతెలంగాణ- కరీంనగర్ : భారతదేశంలోని అతిపెద్ద టాయ్ ట్రైన్-నేపథ్య డైనింగ్ రెస్టారెంట్ చైన్ ప్లాట్‌ఫాం 65, విలక్షణమైన కాన్సెప్ట్‌తో నగరంలో సరికొత్త అవుట్‌లెట్‌ను ప్రారంభించింది. ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, టాయ్ ట్రైన్‌ల ద్వారా అందించబడే ఆహారంతో భోజనప్రియులకు థ్రిల్లింగ్ డైనింగ్ అనుభూతిని అందించడమే ఈ రెస్టారెంట్ లక్ష్యం. ప్లాట్‌ఫాం 65 దాని తొమ్మిదవ శాఖ కరీంనగర్‌లో ప్రారంభించడం, రెస్టారెంట్ చైన్ యొక్క నిరంతర వృద్ధిని సూచిస్తుంది. ఇది ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు కర్ణాటకలో బలమైన ఉనికిని కలిగి ఉంది. విభిన్నమైన బహుళ వంటకాల రుచులను కలిగి ఉన్న మెనూతో పాటు భోజనప్రియుల నుండి మంచి గుర్తింపు మరియు సానుకూల అభిప్రాయాన్ని సంపాదించడంతో, వారికి మరపురాని భోజన అనుభవాన్ని అందించడం కొరకు మరిన్ని నగరాలు మరియు రాష్ట్రాల్లో నూతన శాఖలను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. కరీంనగర్‌లో వేడుకలకు కొత్త ల్యాండ్‌మార్క్ అయిన ప్లాట్‌ఫాం 65, తన వినియోగదారులకు దక్షిణ, ఉత్తర భారతదేశం నుండి చైనీస్ నుండి తందూరి వంటకాల వరకు వివిధ రుచికరమైన నోరూరించే వంటకాల రుచిని ఆస్వాదించే అవకాశాన్ని అందిస్తుంది.